www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 1 VOLUME : 1 | సంచిక: 285 ISSUE : 285 | గురువారం, 12 మార్చి, 2026 THURSDAY, MARCH 12, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|


## ఎల్పీజీ లభ్యతపై ఆందోళన వద్దు

- ముడి చమురు సరఫరాకు ఢోకా లేదు: కేంద్ర సర్కార్



2 లో..



2 లో..

## మిత్రధర్మం పాటించట్లేదు

- పద్ధతి మారకపోతే కాంగ్రెస్‌తో పొత్తుకు 'గుడ్‌బై'
- సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని



## మూసీ ప్రాజెక్టు ఆవిష్కరణను నిలిపివేయండి

- సీఎం రేవంత్‌కు మేధా పాట్కర్ లేఖ

2 లో..



## వెలుగుమట్లలో మోడల్ కాలనీ

- డిసెంబరు 9న సీఎం రేవంత్‌తో గృహప్రవేశాలు చేయిస్తాం..
- పేదలు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే ప్రజాప్రభుత్వ లక్ష్యం
- వెలుగుమట్ల బాధితుల పట్ల మొసలి కన్నీరే..
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

2 లో..

# ప్రతి జిల్లాకూ రింగు రోడ్డు

- వాటిని హైవేలకు అనుసంధానించాలి సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేయండి
- ప్రభుత్వ శాఖలు ఇకపై ఎలక్ట్రిక్ వాహనాలు మాత్రమే కొనుగోలు చేయాలి
- రోడ్ సెక్టార్ పాలసీ-2047కు అనుగుణంగా రోడ్ల అభివృద్ధికి ప్రణాళికలు పొందించండి
- ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 11:
రాష్ట్రంలోని ప్రతీ ప్రధాన జిల్లా కేంద్రానికి ఒక రింగు రోడ్డు నిర్మాణం, వాటిని దగ్గర్లోని హైవేలకు అనుసంధానించే అంశాన్ని పరిశీలించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులకు సూచించారు. దీనికి సంబంధించి సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేసి, పూర్తి స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. భారీ వాహనాలు జిల్లా కేంద్రాల్లోకి వెళ్లకుండా చూడడంతో పాటు సరుకు రవాణా వాహనాలు వేగంగా గమ్యం చేరేందుకు రింగు రోడ్లు ఉపయోగపడతాయని చెప్పారు. బుధవారం రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి సీఎం రేవంత్ ఆ శాఖపై సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే జిల్లా కేంద్రాలకు సమీపంలో రోడ్లు ఉంటే వాటిని అనుసంధానించి రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. ఆయా జిల్లా కేంద్రాల నుంచి రింగు రోడ్లకు అనుసంధానించేలా రేడియల్ రోడ్లు నిర్మించాలన్నారు. రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధి కోసం రూపొందించిన 'రోడ్ సెక్టార్ పాలసీ-2047'కి అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆదేశించారు. హైదరాబాద్-విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే నుంచి నాగార్జునసాగర్ చేరేందుకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని ప్రధాన ప్రాంతాలకు నిర్దిష్ట సమయంలో చేరుకునేలా రోడ్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. హైదరాబాద్‌ను 'ట్రాఫిక్ ఫ్రీ సిటీ'గా మార్చేందుకు మిగతా 2లో..



## గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణం

- తెలుగులో ప్రమాణం చేసిన గవర్నర్..
- రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో తీసుకెళ్దామని పిలుపు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 11:
రాష్ట్ర గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా బుధవారం లోక్‌భవన్‌లో తెలుగులో ప్రమాణ స్వీకారం చేశారు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్.. శివప్రతాప్ శుక్లాతో ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ రాజకీయ పార్టీల ముఖ్య నాయకులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, డీజీపీ శివధర్ రెడ్డి తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం శివ ప్రతాప్ శుక్లా మాట్లాడుతూ తెలంగాణ గవర్నర్‌గా పదవీ బాధ్యతలను వినమ్రతతో గౌరవభావంతో స్వీకరిస్తున్నానని, రాష్ట్ర ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తనపై నమ్మకం ఉంచి కీలక బాధ్యతను అప్పగించిన రాష్ట్రపతి, ప్రధానిలకు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ అంటే గొప్ప సాంస్కృతిక సంపద, సంప్రదాయాలు, అసాధారణ పురోగతికి నిదర్శనమన్నారు. రాష్ట్రం ఆశలు, అవిష్కరణలు, సహన శక్తికి ప్రతీకగా నిలుస్తుందని కొనియాడారు. హిమాచల్ గవర్నర్‌గా పనిచేసిన అనుభవం మిగతా 2లో..

## రాహుల్‌గాంధీకి సిగ్గు, గౌరవం ఉంటే ప్రజలకు సమాధానం చెప్పాలి

- ఫిరాయింపులపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజం
- వెలుగుమట్ల పేదల భూముల పక్కనే కాంగ్రెస్ మంత్రుల విల్లాలు
- ఆ విల్లాలకు వ్యూ అడ్డు వస్తుందనే కారణంతో పేదల ఇండ్లు కూల్చారు
- మంత్రుల బినామీలైన సురేశ్, కిశోర్, దామోదర్‌రావుకు చెందిన రియల్ ఎస్టేట్ లాభాల కోసమే ఈ విధ్వంసం



ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక చీకటిరోజు. స్పీకర్ నిర్ణయం వెనుక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్ర ఒత్తిడి ఉన్నది. రాహుల్ గాంధీకి కొంచెమైనా సిగ్గు, గౌరవం ఉంటే.. ఈ అప్రజాస్వామిక చర్యలపై ప్రజలకు సమాధానం చెప్పాలి.
కేటీఆర్ (బీఆర్ఎస్ అగ్రనేత)

2 లో..



## దానం, కడియంలకూ క్లీన్‌చిట్

- అనర్హత పిటిషన్లను డిస్మిస్ చేసిన స్పీకర్
- ఇప్పటికే మరో 8 మంది ఎమ్మెల్యేలపై వచ్చిన పిటిషన్లు కూడా డిస్మిస్
- ఏ తప్పు చేయలేదు.. కాబట్టే క్లీన్‌చిట్: దానం నాగేందర్
- స్పీకర్ తీర్పును స్వాగతిస్తున్నా: కడియం
- స్పీకర్ తీర్పుపై హైకోర్టుకు బీఆర్ఎస్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 11:
ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్, స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరిలపై దాఖలైన అనర్హత పిటిషన్లనూ స్పీకర్ ప్రసాద్ కుమార్ డిస్మిస్ చేశారు. దానంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి.. కడియంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దాఖలు చేసిన అనర్హత పిటిషన్లపై బుధవారం అసెంబ్లీలోని తన చాంబర్‌లో స్పీకర్ మరోసారి విచారణ చేపట్టారు. దానం, కడియం పార్టీ మారినట్లుగా పిటిషన్‌దారులు సరైన ఆధారాలు సమర్పించని నేపథ్యంలో వారి పిటిషన్లను డిస్మిస్ చేస్తున్నట్లు ఆయన తీర్పును వెలువరించారు. వాస్తవానికి దానం, కడియంతో పాటుగా మరో 8 మంది ఎమ్మెల్యేలు బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరారని, వారిపై అనర్హత వేటు వేయాలని కోరుతూ ఆ పార్టీ ఎమ్మెల్యేలు పిటిషన్లు దాఖలు చేశారు. ఇటు ఆయా పిటిషన్లపై త్వరగా విచారణ చేపట్టాలని స్పీకర్‌కు సూచించాలంటూ సుప్రీం




కోర్టులోనూ పిటిషన్ వేశారు. ఈ నేపథ్యంలోనే సుప్రీంకోర్టు సూచన మేరకు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్లపై విచారణ ప్రక్రియను స్పీకర్ చేపట్టారు. దానం, కడియం మినహా మిగిలిన 8 మంది ఎమ్మెల్యేలపై దాఖలైన పిటిషన్లపై తొలుత విచారణను పూర్తి చేశారు. వారు పార్టీ మారినట్లుగా మిగతా 2లో..



## యుద్ధం కాదు.. శాంతిని కోరుకుందాం

2 లో..

- పేద, మధ్యతరగతి వర్గాలపై ధరల ప్రభావం
- ముస్లింలకు ఇచ్చిన హామీలు ఎగ్గొట్టిన కాంగ్రెస్
- సంగారెడ్డి ఇఫ్తార్ విందులో హరీశ్‌రావు



2 లో..

## భారత్‌కు వస్తున్న నౌకపై దాడి

- ముగ్గురు గల్లంతు.. 20 మందిని రక్షించిన ఒమన్ నేవీ అధికారులు
- హోర్ముజ్ జలసంధిలో వాణిజ్య నౌకలను టార్గెట్ చేస్తున్న ఇరాన్
- మూడు నౌకలపై దాడి
- వాణిజ్య నౌకపై దాడిని ఖండించిన భారత్

## తెలంగాణ విద్యుత్ రంగంలో కీలక నిర్ణయం

- రైతుల కోసం ప్రత్యేకంగా డిస్కం ఏర్పాటు
- కొత్త డిస్కం పరిధిలోకి వ్యవసాయ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్, మిషన్ భగీరథ సేవలు

హైదరాబాద్/నల్గొండ టౌన్, (వార్త వేదిక సూర్య)-మార్చి 11:
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేస్తున్న మూడవ విద్యుత్ పంపిణి సంస్థ రూపుదిద్దుకుంది. రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ రైతు పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 285 వార్త వేదిక సూర్య || గురువారం, 12 మార్చి, 2026 ||

# ప్రతి జిల్లాకూ రింగు రోడ్డు

(మొదటి పేజీ తరువాయి)

కనెక్టివిటీ రోడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఆర్వోబీలు, ఆర్‌యూబీల నిర్మాణం త్వరగా పూర్తిచేయాలని, కొత్తవాటికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. పేదలకు మెరుగైన వైద్యసేవలు అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా బోధనాస్పత్రులు, పెద్ద ఆస్పత్రుల నిర్మాణాలను వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కాలుష్య రహిత రవాణాయే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. ఇకపై ప్రభుత్వంలోని ఏ శాఖైనా తప్పనిసరిగా ఎలక్ట్రిక్ వాహనాలనే కొనాలని స్పష్టం చేశారు. 'క్యూర్' పరిధిలో ప్రభుత్వ శాఖలు అద్దెకు తీసుకునే వాహనాలు సైతం ఈవీలే ఉండాలన్నారు. రవాణా శాఖలో మాన్యువల్ పద్ధతులకు స్వస్తి చెప్పాలని, కార్యకలాపాలన్నీ ఆన్‌లైన్‌లోనే జరగాలని ఆదేశించారు. రాష్ట్రంలో రోడ్లు, భవనాల శాఖ పరిధిలోని రోడ్ల అభివృద్ధిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. ప్రభుత్వంపై ఆర్థిక భారం పడకుండా రోడ్లను అభివృద్ధి చేసేందుకు ఉన్న అవకాశాలను లోతుగా పరిశీలిస్తోంది. ఇందులో భాగంగా నిధుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడంతో పాటు ఆర్ అండ్ బీ శాఖకు అనుబంధంగా ఉన్న రోడ్ల అభివృద్ధి సంస్థ (ఆర్‌డీసీ)ను బలోపేతం చేయాలని ప్రాథమికంగా నిర్ణయించింది. ఆర్ అండ్ బీ పరిధిలోని భూముల ద్వారా బాండ్ల రూపంలో నిధులు సేకరించి, వాటిని రోడ్ల అభివృద్ధికి వెచ్చించాలని భావిస్తోంది. రాష్ట్రంలో ఇంధనం విక్రయాల ద్వారా వస్తున్న సెస్సులో 2 శాతాన్ని ఆర్‌డీసీకి బదిలీ చేయాలనే



ఆలోచన చేస్తోంది. దీని ద్వారా ఆర్‌డీసీకి నెలకు సుమారు రూ.400 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉంటుందనే అంచనాలున్నాయి. విజన్–2047 డాక్యుమెంట్‌లోని 'రోడ్ సెక్టార్ పాలసీ' అమలుకు ఆర్ అండ్ బీ నియమించిన కన్సల్టెన్సీ ప్రాథమిక నివేదిక సమర్పించింది. బుధవారం సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమీక్షలో నివేదికలోని అంశాలపై ప్రధానంగా చర్చించినట్లు సమాచారం. ఆర్ అండ్ బీ భూములను ఆర్‌డీసీకి బదలాయించి, వాటిని తనఖాపెట్టడం/బాండ్లు సేకరించడం ద్వారా నిధులు సమకూర్చి రోడ్ల నిర్మాణానికి వెచ్చించనున్నారు. ప్రస్తుతం ఆ శాఖ పరిధిలో రాష్ట్రవ్యాప్తంగా కలిపి దాదాపు 400 ఎకరాల వరకు భూములు ఉన్నట్లు ప్రాథమిక నివేదికలో తేలింది. వీటిలో హైదరాబాద్ పరిధిలో 128 ఎకరాలు, నిజామాబాద్‌లో రైల్వే స్టేషన్ పక్కన 10 ఎకరాలు, వరంగల్‌లో 14 ఎకరాలు సహా ఇతర జిల్లాల్లోనూ కొంతమేర భూములు ఉన్నాయి. వాటిని కార్పొరేషన్‌కు బదలాయించనున్నారు.

తెలంగాణలోని ప్రధాన జిల్లా కేంద్రాలన్నింటి చుట్టూ రింగు రోడ్లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రాల్లోకి భారీ వాహనాలు వెళ్లకుండా నియంత్రించడంతో పాటు సరకు రవాణా వాహనాలు వేగంగా వెళ్లేందుకు రింగు రోడ్లు ఉపయోగపడతాయని చెప్పారు. రోడ్లు – భవనాల శాఖ పురోగతిపై ముఖ్యమంత్రి గారు సమీక్షించారు. ఈ సమావేశంలో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డితో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇప్పటికే ఆయా జిల్లా కేంద్రాలకు సమీపంలో రోడ్లు ఉంటే వాటిని అనుసంధానించి రింగ్ రోడ్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. జాతీయ రహదారులకు రింగు రోడ్లను అనుసంధానించే అంశంపై అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. హైదరాబాద్ – విజయవాడ ఎక్స్‌ప్రెస్ వే నుంచి నాగార్జునసాగర్ చేరేందుకు గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటికే నిర్మాణంలో ఉన్న ఆర్వోబీలు, ఆర్‌యూబీల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలని, అవసరమైన నూతన ఆర్వోబీలు, ఆర్‌యూబీల నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. బోధనాసుపత్రులు, ఇతర పెద్దాసుపత్రుల నిర్మాణలను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.

# రాహుల్‌గాంధీకి సిగ్గు, గౌరవం ఉంటే ప్రజలకు సమాధానం చెప్పాలి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 11:

బీఆర్ఎస్ పార్టీ గుర్తుపై ఎమ్మెల్యేలుగా గెలిచి, కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న దానం నాగేందర్, కడియం శ్రీహరికి స్పీకర్ క్లీన్‌చిట్ ఇవ్వడంపై బీఆర్ఎస్ వరింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నిర్ణయం కేవలం ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేయడమే కాకుండా, ఓటర్ల తీర్పును ఘోరంగా అవమానించడమేనని మండిపడ్డారు. దానం నాగేందర్ బీఆర్ఎస్ బీ–ఫారంపై ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలిచి, కాంగ్రెస్ పార్టీ తరఫున ఎంపీగా పోటీ చేసినా ఆయనపై అనర్హత వేటు వేయకపోవడం ఆశ్చర్యకరమన్నారు. అన్ని ఆధారాలు ఎన్నికల సంఘం వద్ద స్పష్టంగా ఉన్నప్పటికీ, ఫిరాయింపులను ప్రోత్సహిస్తూ స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయం ప్రజాస్వామ్య చరిత్రలో ఒక 'చీకటి రోజు' అని అభివర్ణించారు. స్పీకర్ నిర్ణయం వెనుక కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తీవ్ర ఒత్తిడి ఉన్నదని కేటీఆర్ ఆరోపించారు. 'రాహుల్ గాంధీకిగానీ, కాంగ్రెస్ పార్టీకిగానీ ఫిరాయింపుల గురించి మాట్లాడే కనీస నైతిక హక్కు లేదు. రాహుల్‌గాంధీకి కొంచెమైనా సిగ్గు, గౌరవం ఉంటే.. ఈ అప్రజాస్వామిక చర్యలపై ప్రజలకు సమాధానం చెప్పాల'ని డిమాండ్ చేశారు. తెలంగాణభవన్‌లో బుధవారం మాజీ మంత్రులు పువ్వాడ అజయ్, జోగు రామన్న, కర్నె ప్రభాకర్, తాతా మధు, విప్ వివేకానందగౌడ్, మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్, నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్, రాగిడి లక్ష్మారెడ్డి, తలసాని సాయికిరణ్‌యాదవ్‌తో కలిసి మీడియాతో కేటీఆర్ మాట్లాడారు. పార్టీ ఫిరాయింపు కేసులో స్పీకర్ కార్యాలయం నుంచి ఆర్డర్ కాపీ ఇవ్వడానికి ఎందుకు భయపడుతు న్నారని కేటీఆర్ ప్రశ్నించారు. పార్టీ మారిన పది మందితో రాజీనామా చేయించి ఎన్నికలకు రావాలని సవాల్ చేశారు. పది మంది అనర్హత పిటిషన్లపై ఇచ్చిన తీర్పు కాపీ రాగానే హైకోర్టును ఆశ్రయిస్తామని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి న్యాయస్థానంలోనే దీనిపై తేల్చుకుంటామని, ప్రజలు ఇచ్చిన తీర్పును కాలరాసే అధికారం ఎవరికీ లేదని హెచ్చరించారు.

పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేలపై స్పీకర్ ఇచ్చిన తీర్పు అత్యంత అప్రజాస్వామికమని, దారుణమని కేటీఆర్ మండిపడ్డారు. రాహుల్‌గాంధీ ఆడిస్తున్న ఆటలో భాగంగానే తెలంగాణ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఈ నిర్ణయం తీసుకున్నారని విమర్శించారు. అసెంబ్లీ స్పీకర్‌పై రాహుల్‌గాంధీ నుంచి తీవ్రమైన ఒత్తిడి ఉన్నదని, రాహుల్‌గాంధీ కూడా రాష్ట్రం నుంచి వస్తున్న అడ్డగోలు సంచుల కట్టల కోసం ఇలాంటి అనైతిక కార్యక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. శాసనసభ స్పీకర్ చేతుల్లో ఏమీ లేదని, మొత్తం కాంగ్రెస్ పార్టీనే ఈ ఫిరాయింపుల వ్యవహారాన్ని దగ్గరుండి నడిపించిందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్నది ప్రజాస్వామ్యంపై, భారత రాజ్యాంగంపై దాడి అని, దీని వెనుక ఉన్న ప్రధాన నేరస్తుడు, ఆ నేరపూరిత ఆలోచన రాహుల్‌గాంధీదేనని, ఆయనే అసలు దోషి అని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాహుల్ అనుమతి లేకుండా తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ ఇంతటి దారుణమైన నిర్ణయం తీసుకునే సాహసం చేయలేరని స్పష్టంచేశారు. స్వతంత్ర భారత చరిత్రలో ఏ స్పీకర్ కూడా ఇంత అద్భుతమైన నిర్ణయం తీసుకోలేదని ఎద్దేవా చేశారు. అందుకే తాము స్పీకర్‌ను చప్పట్లతో, శాలువాలతో సతరిస్తామని అన్నారు. కాంగ్రెస్ నిర్ణయంతో రాహుల్‌గాంధీ జోకర్‌గా నిలిచిపోయారని అన్నారు. ఇలాంటి జోకర్లకు తెలంగాణ ప్రజలే సమాధానం చెప్తారని హెచ్చరించారు. 'పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తెచ్చింది. పార్టీ ఫిరాయిస్తే ఆటోమేటిక్ డిస్క్వాలిఫికేషన్ అని రాహుల్‌గాంధీ చెప్పారు. తెలంగాణ వచ్చి న్యాయ పత్రాల గురించి ఉపన్యాసాలు దంచారు. ఈ రోజు స్పీకర్ తీసుకున్న నిర్ణయంపై ఏం సమాధానం చెప్తారు? ఒక పార్టీ బీఫారంపై గెలిచిన ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ బీఫారంతో ఎంపీగా పోటీ చేసిన తర్వాత కూడా ఆ వ్యక్తిని అనర్హుడిగా ప్రకటించకుండా, విచారణ పేరుతో సాగదీసి ఆ ఎమ్మెల్యేకు అనుకూలంగా తీర్పు చెప్పడం అంటే అత్యంత దుర్మార్గం. అన్ని ఆధారాలు ఉన్నా అనర్హత పిటిషన్‌ను తిరసరించారంటే, కచ్చితంగా ఆయనను, ఆయనను నడిపిస్తున్న కాంగ్రెస్ నేతలను సతరించాల్సిందే' అని ఎద్దేవా చేశారు.

తెలంగాణ విద్యుత్ రంగంలో కీలక నిర్ణయం

లిమిటెడ్ (TGRPDCL) ను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం చారిత్రాత్మక ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటికే దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ (TGSPDCL) మరియు ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థ (TGNPDCL) రెండు డిస్కంలు పనిచేస్తున్నాయి. తాజాగా మూడవ డిస్కంగా TGRPDCL ను బుధవారం, మార్చి 11, 2026న అధికారికంగా ఏర్పాటు చేశారు. TGSPDCL కార్పొరేట్ కార్యాలయ ప్రాంగణంలోని B బ్లాక్ లో TGRPDCL యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంగా ప్రభుత్వం పేర్కొంది. ఈ కొత్త సంస్థ పరిధిలోకి రాష్ట్రంలోని అన్ని వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు (Lift Irrigation Schemes), CPWS / మిషన్ భగీరథ నీటి సరఫరా వ్యవస్థలు, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై & సీవరేజ్ బోర్డు (HMWSSB) పరిధిలోని కనెక్షన్లు, LT VI-B కేటగిరీ పరిధిలోని మునిసిపల్ నీటి సరఫరా కనెక్షన్లు TGRPDCL పరిధిలోకి రానున్నాయి. TGRPDCL డిస్కం, వ్యవసాయం, CPWS/మిషన్ భగీరథ, HMWSSB, లిఫ్ట్ ఇరిగేషన్ పథకాలు మరియు ప్రత్యేక DTRలు (LT VI-B) ద్వారా మునిసిపల్ నీటి కనెక్షన్లకు విద్యుత్ సరఫరా విస్తరణ, కేటాయించిన PPA వాటా ప్రకారం విద్యుత్ కొనుగోలు నిర్వహణ, కొత్త వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల బోర్డింగ్ ప్రక్రియ నిర్వహణ, TGRPDCL పరిధిలోని ఆస్తులు (DTRలు మరియు LT లైన్లు) నిర్వహణ మరియు మెయింటెనెన్స్, లిఫ్ట్ ఇరిగేషన్, CPWS మరియు HMWSSB వంటి సంస్థల వినియోగ విద్యుత్‌ను DTR మీటరింగ్ మరియు వినియోగదారుల మీటరింగ్ ద్వారా అకౌంటింగ్ చేయడం, అవసరమైన రెగ్యులేటరీ ఫైలింగ్స్ మరియు నిబంధనల అనుసరణ వంటి ముఖ్య కార్యకలాపాలు నిర్వహిస్తుంది. దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణి సంస్థలో సీఎండీగా పనిచేసిన అనుభవమున్న ముషారఫ్ ఫరూఖీ, ఐఏఎస్ గ TGRPDCL చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్‌గా ప్రభుత్వం ఇప్పటికే నియమించింది. అలాగే రాష్ట్రంలోని దక్షిణ మరియు ఉత్తర తెలంగాణ పంపిణి సంస్థల్లో డైరెక్టర్లుగా పనిచేస్తున్న శ్రీ వి. తిరుపతి రెడ్డి, శ్రీ పి. కృష్ణ రెడ్డి, శ్రీ వి. మోహన్ రావు మరియు డా. ఎన్. నరసింహులు గార్లను సంస్థ పాలక మండలి సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. TGRPDCL నిర్వహణకు అవసరమైన అధికారులు మరియు సిబ్బందిని డెప్యూటేషన్, ప్రత్యక్ష నియామకాలు లేదా అవుట్‌సోర్సింగ్ విధానం ద్వారా సమకూర్చుకునేలా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ నిర్ణయం ద్వారా వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరాను ప్రత్యేకంగా నిర్వహిస్తూ సేవల సామర్థ్యాన్ని పెంచడం, రైతులకు మరింత మెరుగైన సేవలు అందించడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పేర్కొంది.

## మిత్రధర్మం పాటించడం లేదు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 11:

కాంగ్రెస్ పార్టీ తన పద్ధతి మార్చుకోకపోతే.. ఆ పార్టీతో సాగుతున్న పొత్తును తెంచుకునేందుకు సిద్ధంగా ఉన్నమని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు వ్యాఖ్యానించారు. సీపీఐ రాష్ట్ర కార్యాలయం లో బుధవారం జరిగిన సమితి కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం తీరు సరిగ్గా లేదని, కాంగ్రెస్ మిత్రధర్మం పాటించట్లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కొత్తగూడెం ఎపిసోడ్‌తో సీపీఐ– కాంగ్రెస్ మధ్య గ్యాప్ వచ్చిందని చెప్పారు. తమతో మిత్రధర్మం పాటించే విషయంలో సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి తేల్చుకుంటామని చెప్పారు.

## దానం, కడియంలకూ క్లీన్‌చిట్

(మొదటి పేజీ తరువాయి)

ఆధారాలు లేవని తేల్చిన స్పీకర్.. ఆయా పిటిషన్లను డిస్మిస్ చేశారు. దానం, కడియంలపై పిటిషన్లపై విచారణ ప్రక్రియను పూర్తిచేసేందుకు ఈనెల 12 వరకూ సుప్రీంకోర్టు గడువు విధించింది. ఈ నేపథ్యంలో ఆ ఇద్దరిపై దాఖలైన పిటిషన్లపైనా విచారణ ప్రక్రియను పూర్తి చేసిన స్పీకర్.. ఆయా పిటిషన్లనూ తాజాగా డిస్మిస్ చేస్తూ తీర్పు వెలువరించారు. ఈ తీర్పుకు సంబంధించి గెజిట్ నోటిఫికేషన్ విడుదలైన తర్వాత అసెంబ్లీ వెబ్‌సైట్‌లో తీర్పు కాపీ పెట్టనున్న ట్లు అసెంబ్లీ కార్యదర్శి వెల్లడించారు. మరోవైపు.. పది మంది ఎమ్మెల్యేలపై దాఖలైన అనర్హత పిటిషన్లను డిస్మిస్ చేస్తూ స్పీకర్ ప్రసాద్‌కుమార్ ఇచ్చిన తీర్పుపై హైకోర్టును ఆశ్రయించాలని బీఆర్ఎస్ అధినాయకత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. తాజా తీర్పు కాపీ కూడా వెలువడిన వెంటనే హైకోర్టులో సవాల్ చేయనున్నట్లు సమాచారం. అసెంబ్లీ స్పీకర్ పరిధిలో ఎటువంటి తప్పు చేయలేదని తేలింది కాబట్టే తనకు క్లీన్‌చిట్ ఇచ్చారని దానం నాగేందర్ అన్నారు. ఎంపీగా పోటీ చేశాను తప్పితే ఎక్కడా ఆ పార్టీ సభ్యత్వం తీసుకోలేదని స్పష్టం చేశారు. తనపై దాఖలైన అనర్హత పిటిషన్‌ను స్పీకర్ కొట్టేసిన నేపథ్యంలో బంజారాహిల్స్‌లోని నివాసంలో దానం మీడియాతో మాట్లాడారు. 'రాజ్యాంగపరంగా ఉన్న హక్కుతోనే సికింద్రాబాద్ పార్లమెంట్ స్థానం నుంచి పోటీ చేశా.. కానీ ఎన్నికల్లో ఓడిపోవడానికి బీజేపీ, బీఆర్ఎస్ అపవిత్ర కలయికే కారణం. ఎంపీగా గెలిచి ఉంటే ఈ పంచాయితీ ఉండేది కాదు. పోటీ అనంతరం కేసీఆర్ ఎప్పుడు వివరణ కోరలేదు కాబట్టి నేను స్పందించలేదు. సీఎం పదవి చేజారిపోయిందని ఇబ్బంది పడుతున్న కేటీఆర్ నాపై అనవసర ఫిర్యాదులు చేయించారు. ఆనాడు సబితారెడ్డి, తలసాని శ్రీనివాస్‌యాదవ్‌లను పార్టీలోకి తీసుకొని మంత్రి పదవి ఇచ్చిన సబబే అని చెప్పిన వారు.. ఇప్పుడు అభ్యంతరాలు ఎందుకు వ్యక్తం చేస్తున్నారు' అని ప్రశ్నించారు.

## వెలుగుమట్లలో 'మోడల్ కాలనీ'

ఖమ్మం, (వార్త వేదిక సూర్య)-మార్చి11:

పేదలు ఆత్మగౌరవంతో జీవించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేదవాడు చట్టబద్ధంగా జీవించేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకుంటామన్నారు. ఖమ్మం వెలుగుమట్లలోని భూదాన్ భూముల్లో నుంచి ఇందిరమ్మ ఇళ్లు కేటాయించిన తర్వాత మిగిలిన 16 ఎకరాల్లో తెలంగాణ పబ్లిక్ స్కూల్, గురుకుల పాఠశాలలు నిర్మిస్తామని తెలిపారు. ఆ భూములను ఇతరులకు కేటాయించబోమని స్పష్టం చేశారు. ఇటీవలి కూల్చివేతల్లో ఇళ్లు కోల్పోయిన బాధితుల్లో తొలి విడతగా 412 మందిని అర్హులుగా గుర్తించారు. వారిలో ఖమ్మం నియోజకవర్గం పరిధిలో ఉన్న 311 మందికి వెలుగుమట్లలోని కూల్చిన ప్రాంతంలో, మిగిలిన 101 మందికి ఇతర నియోజకవర్గాల్లోని వారివారి మండలాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను అందించారు. బుధవారం ఖమ్మం కలెక్టరేట్‌లో జరిగిన కార్యక్రమంలో భట్టి, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిల చేతుల మీదుగా ఇళ్ల స్థలాల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ.. డిసెంబరు 9న సీఎం రేవంత్‌రెడ్డి చేతులమీదుగా గృహప్రవేశాలు చేయించేలా ఏర్పాటు చేస్తామని చెప్పారు.

## మూసీ ప్రాజెక్టు ఆవిష్కరణను నిలిపివేయండి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మార్చి 11:

ఈనెల 13న చేపట్టనున్న మూసీనది పునరుజ్జీవ ప్రాజెక్టు మొదటి దశ ఆవిష్కరణ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపేయాలని సీఎం రేవంత్‌రెడ్డిని నేషనల్ అలయన్స్ ఆఫ్ పీపుల్స్ మూవ్‌మెంట్స్ (ఎన్‌ఏపీఎం) నిర్వాహకురాలు మేధా పాట్కర్ డిమాండ్ చేశారు. అంతకుముందు ప్రజాస్వామ్యబద్ధంగా సంప్రదింపులు జరపాలని కోరుతూ సీఎంకు ఆమె ప్రత్యేకంగా లేఖ రాశారు. మూసీ ప్రాజెక్టును ప్రజల భాగస్వామ్యంతో, పారదర్శకంగా అమలు చేయాలని కోరారు. మూసీనది తీరప్రాంత ప్రజల హక్కుల కోసం ఏర్పడిన 'మూసీజన ఆందోళన్' తరఫున ఈలేఖ పంపినట్లు ఆమె తెలిపారు. ఈ లేఖ ప్రతులను కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, జైరాం రమేశ్, తెలంగాణ కాంగ్రెస్ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్‌కు పంపినట్లు బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ప్రజలు, పర్యావరణ నిపుణులు, సామాజిక కార్యకర్తలు వంటి కీలక వర్గాల అభిప్రాయాలను పట్టించుకోకుండా ప్రభుత్వం కేవలం ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించడం ప్రజాస్వామ్య సూత్రాలకు విరుద్ధమన్నారు. ప్రాజెక్టు ప్రణాళికను తెలుగు, ఇంగ్లిష్, ఉర్దూ భాషల్లో విడుదల చేసి కనీసం 60 రోజుల పాటు ప్రజాభిప్రాయాన్ని సేకరించాలని సీఎంకు రాసిన లేఖలో కోరారు. ప్రభావిత ప్రాంత ప్రజలు, నిపుణులతో కలిసి ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రజా విచారణ జరపాలన్నారు. మూసీ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని భూసేకరణ నోటీసులను ఉపసంహరించుకోవాలన్నారు.

## యుద్ధం కాదు.. శాంతిని కోరుకుందాం

సంగారెడ్డి, (వార్త వేదిక సూర్య)-మార్చి 11:

గల్ఫ్ దేశాల్లో జరుగుతున్న యుద్ధ పరిస్థితులు ఆందోళనను కలిగిస్తున్నాయని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ డెప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు(Harish Rao) ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం రాత్రి ఆయన సంగారెడ్డిలో జరిగిన ఇఫ్తార్ విందుకు హాజరై మాట్లాడారు. యుద్ధ ప్రభావంతో నిరపరాధ చిన్న పిల్లలు, సామాన్య ప్రజలు పడుతున్న కష్టాలను చూస్తే బాధ కలుగుతోందని అన్నారు. త్వరలోనే యుద్ధ పరిస్థితులు ముగిసి ప్రపంచంలో శాంతి నెలకొనాలని దేవుడిని ప్రార్థించారు. గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయులు, తెలంగాణ వాసులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వివరించారు. యుద్ధ సమయంలో నిత్యావసర వస్తువుల ధరలు పెరిగి పేద, మధ్యతరగతి వర్గాలు ఇబ్బందులకు గురవుతున్నారని గుర్తుచేశారు. ముస్లిం సమాజానికి కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ఇమామ్, మౌజన్‌లకు ఇవ్వాల్సిన నెలసరి భత్యాన్ని ఎగ్గొట్టారని విమర్శించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ముస్లింలకు రూ.5వేల సహాయం అందించగా.. కాంగ్రెస్ ప్రభుత్వం రూ.10వేలు ఇస్తామని హామీ ఇచ్చి నెరవేర్చలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్, డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## భారత్‌కు వస్తున్న నౌకపై దాడి

దుబాయ్: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. హొర్ముజ్ జలసంధి గుండా భారత్ వస్తున్న ఓ నౌకపై దాడి జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు గల్లంతు కాగా, 20 మందిని రక్షించారు. థాయ్‌లాండ్ జెండాతో యూఏఈలోని పోర్టు నుంచి గుజరాత్‌లోని కండ్లా రేవుకు వెళుతున్న ఈ రవాణా నౌకపై హొర్ముజ్ జలసంధిలో బుధవారం దాడి జరిగింది. దాడి అనంతరం నౌకకు నిప్పంటుకుంది. మంటలను విపత్తు రక్షక బృందాలు అదుపులోకి తెచ్చాయి. నౌక నుంచి 20 మందిని రక్షించారని, ముగ్గురు గల్లంతయ్యారని ఒమన్ అధికారులు తెలిపారు. ఒమన్ ఉత్తర తీరానికి 11 నాటికల్ మైళ్ల దూరంలో ప్రిషియస్ కంపెనీకి చెందిన ఈ మయూరీ నారీ నౌకపై గుర్తు తెలియని ఆయుధాలతో దాడి జరిగిందని రాయల్ థాయ్ నేవీ, యునైటెడ్ కింగ్‌డమ్ సముద్ర కార్యకలాపాల విభాగం ప్రకటించాయి. ప్రమాదం జరిగిన వెంటనే ఒమన్ నావికా దళం రక్షణ కార్యక్రమాలు చేపట్టి 20 మందిని రక్షించారని, అయితే ముగ్గురు గల్లంతయ్యారని తెలిపాయి. ఈ దాడిని ఇరాన్ చేసినట్టు అంతర్జాతీయ మీడియా కథనాలు తెలిపాయి. హొర్ముజ్ జలసంధిలో మరో రెండు వాణిజ్య నౌకలపై కూడా ఇరాన్ దాడులు జరిపింది. అమెరికా, ఇజ్రాయెల్, వాటి మిత్రదేశాలకు చెందిన నౌకలను టార్గెట్ చేస్తామని ఇరాన్ హెచ్చరించింది. పశ్చిమాసియాలో వాణిజ్య నౌకలపై జరిగిన దాడుల్లో ఇద్దరు భారతీయులు మరణించగా, మరొకరి జాడ తెలియడం లేదని భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ బుధవారం వెల్లడించారు. మరణించిన ఇద్దరూ వాణిజ్య నౌకల్లో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నదని, బాధిత కుటుంబాల వారికి తమ మద్దతు ఉంటుందని చెప్పారు. పర్షియన్ గల్ఫ్‌లో భారత్‌కు చెందిన 28 వాణిజ్య నౌకలు, 778 మంది నావికా సిబ్బంది చిక్కుకుపోయారని భారత ప్రభుత్వ అధికారి ఒకరు బుధవారం తెలిపారు. 24 నౌకలు హొర్ముజ్ జలసంధి పశ్చిమ ప్రాంతంలో ఉన్నాయి. వీటిలో 677 మంది సిబ్బంది ఉన్నారు. అలాగే తూర్పు వైపు నాలుగు నౌకలు, 101 మంది సిబ్బంది ఉన్నారని పోర్టు మంత్రిత్వ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ కుమార్ సిన్హా బుధవారం మీడియాకు తెలిపారు.

వాణిజ్య నౌకపై దాడిని ఖండించిన భారత్

థాయ్‌లాండ్ జెండాతో గుజరాత్‌లోని కండ్లా రేవుకు వెళుతున్న ఓ రవాణా నౌకపై హొర్ముజ్ జలసంధిలో జరిగిన గుర్తు తెలియని క్షిపణి దాడిని భారత్ బుధవారం ఖండించింది. ఈ తరహా దాడుల్లో భారతీయ పౌరులతోసహా విలువైన ప్రాణాలు పోతున్నాయని ప్రభుత్వం తెలిపింది. ఘర్షణల తొలి దశలో ఇటువంటి దాడులు అనేకం జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారని, దాడుల తీవ్రత పెరుగుతూ పోతున్నదని ప్రభుత్వం పేర్కొన్నది. వాణిజ్య నౌకలు, అందులోని పౌర సిబ్బందిపై దాడులు తగవని ప్రభుత్వం తెలిపింది.

## ఎల్పీజీ లభ్యతపై ఆందోళన వద్దు

న్యూఢిల్లీ: భారతదేశ ముడి చమురు సరఫరాలపై కేంద్ర ప్రభుత్వం బుధవారం భరోసా ఇచ్చింది. ఎల్పీజీ లభ్యతపై ప్రజలు భయాందోళన చెందవద్దని ప్రభుత్వం కోరింది. భౌగోళిక రాజకీయ అంతరాయాల నేపథ్యంలో పంపిణీ సజావుగా సాగేందుకు అవసరమైన అన్ని చర్యలను ప్రభుత్వం తీసుకున్నట్లు తెలిపింది. ప్రస్తుతం గృహోపయోగ ఎల్పీజీ సరఫరాకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి(మార్కెటింగ్, చమురు శుద్ధి) సుజాత శర్మ బుధవారం తెలిపారు. గృహ వినియోగ రంగానికి ఎల్పీజీ సరఫరా జరుగుతున్నదని, దవాఖానలు, విద్యా సంస్థలు వంటి గృహేతర రంగాలకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఆమె చెప్పారు. లభ్యతలో ఉన్న ఎల్పీజీని న్యాయంగా, పారదర్శకంగా పంపిణీ చేసేలా ప్రణాళిక ఖరారు చేసేందుకు కేంద్రం నియమించిన త్రిసభ్య కమిటీ రాష్ట్ర అధికారులు, పారిశ్రామిక సంఘాలను సంప్రదిస్తున్నట్లు ఆమె తెలిపారు. కొత్త వర్గాల నుంచి ఎల్ఎన్‌జీ కార్గోలను మన గ్యాస్ కంపెనీలు సమీకరించాయని, రెండు ఎల్ఎన్‌జీ కార్గోలు భారత్‌కు వస్తున్నాయని సుజాత శర్మ తెలిపారు. గృహ వినియోగదారులు ఎల్పీజీ రీఫిల్లింగ్ కోసం 25 రోజులు ఎదురుచూడాల్సి ఉంటుందని, ఎల్పీజీ సిలిండర్ల బుకింగ్ కోసం భయాందోళన చెందాల్సిన అవసరం లేదని అధికారి చెప్పారు. ప్రభుత్వ చర్యల వల్ల ఎల్పీజీ ఉత్పత్తి 25 శాతం పెరిగినట్లు ఆమె వివరించారు. హొర్ముజ్ జలసంధికి ప్రత్యామ్నాయంగా ఇతర మార్గాల ద్వారా కూడా ముడి చమురు సరఫరాలు జరుగుతున్నట్లు మంత్రిత్వశాఖ అధికారులు తెలిపారు. ఇదివరకు ఏర్పడిన పరిమాణాలతో పోలిస్తే ప్రస్తుత సరఫరా మరింత భద్రంగా ఉన్నట్లు వారు చెప్పారు.

## గవర్నర్‌గా శివప్రతాప్ శుక్లా ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

తెలంగాణకు ఉపయోగపడుతుందని భావిస్తున్నానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, ఆయన క్యాబినెట్ సహచరులతో కలిసి తెలంగాణను రాజ్యాంగ లక్ష్యాలకు అనుగుణంగా అభివృద్ధి పథంలో తీసుకుని వెళ్లడానికి ప్రయత్నిద్దామని పిలుపునిచ్చారు.

# నేర నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించాలి

- ఎస్పీ శరత్ చంద్రపవార్
- డయల్ 100కు వెంటనే స్పందించి బాధితులకు సత్వర సేవలు అందించాలి






నల్గొండ టౌన్, మార్చి 11 (వార్త వేదిక సూర్య):
జిల్లాలో నేరాల నియంత్రణకు ప్రత్యేక దృష్టి సారించి వాటిని సమర్థవంతంగా అణచివేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ ఆదేశించారు. బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులతో నిర్వహించిన నెలవారీ నేర సమీక్ష సమావేశంలో జిల్లాలో నమోదవుతున్న నేరాల పరిస్థితి, పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు పురోగతి, కోర్టుల ద్వారా నేరస్తులకు శిక్షలు పడేలా చేపడుతున్న చర్యలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజల సమస్యలపై పోలీసులు వెంటనే స్పందిస్తూ బాధితులకు న్యాయం జరిగేలా పని చేయాలని సూచించారు. ముఖ్యంగా డయల్ 100కు వచ్చే కాల్స్‌పై వెంటనే స్పందించి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలన్నారు. పోలీసులు అంటే ప్రజల్లో విశ్వాసం పెంపొందేలా పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలు అందించాలని పేర్కొన్నారు. జిల్లాలో పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వాటి నియంత్రణకు సమగ్ర చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ ఉండకూడదన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు మరింత పెంచాలని, నేరాల గుర్తింపు, విచారణలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నారు. పోక్సో, గ్రేవ్, నాన్ గ్రేవ్, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దర్యాప్తును వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి వారికి నాణ్యమైన, సత్వర పోలీసు సేవలు అందించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు మరియు ప్రజలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను మరింత అప్రమత్తంగా నిర్వహించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు.

### సైబర్ నేరాలపై అవగాహన కలిగించండి

సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసు అధికారులను ఎస్పీ ఆదేశించారు. అక్రమ గంజాయి రవాణా, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని చెప్పారు. అదేవిధంగా బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తిపరమైన సేవలు అందించడమే లక్ష్యంగా, ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమాచారం అందిస్తే మహిళలు, చిన్నారులు తదితర బాధితులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వారి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకువచ్చిందని ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగ తనం, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, నల్గొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, సైబర్ క్రైమ్ డీఎస్పీ లక్ష్మీనారాయణ, సీఐలు, ఎస్ఐలు మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కౌన్సిలర్లను సన్మానించిన మాజీ మంత్రి జగదీష్ రెడ్డి, రమావత్ రవీంద్ర కుమార్



దేవరకొండ మార్చి 11(వార్త వేదిక సూర్య):
ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ ఎస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలుపొందిన కౌన్సిలర్లను మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ లు సన్మానించారు. అనంతరం వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు బి .ఆర్.ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నల్లగొండలో ఇఫ్తార్ విందు



నల్లగొండ బ్యూరో, మార్చి 11 (వార్తా వేదిక సూర్య )
నల్గొండ పట్టణంలోని 30వ వార్డు కార్పొరేషన్ హౌసింగ్ బోర్డ్ కమిటీ హాల్‌లో రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు, సామాజిక సేవకులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. సాయంత్రం నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఉపవాస విరమణ చేసి ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు రంజాన్ మాసం పవిత్రతను గుర్తుచేస్తూ, సమాజంలో సోదరభావం, ఐక్యత మరింత పెరగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా హాజరైన వారు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమం లో షేక్ జహంగీర్ బాబా, నదీమ్, సల్మాన్, సజ్జద్, ఫసీ, వాజుయుద్దీన్, సమి, ఫజల్, రియాజ్, అఫ్రోజ్, అయాజ్, వసీమ్, సోహైల్, వాజీద్, అమీర్, వినయ్, మొహమ్మద్ సల్మాన్, సైఫ్ పాల్గొన్నారు.

## ప్రతి రైతు పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలను వేయించాలి

డాక్టర్ గంధం నాగయ్య



దేవరకొండ మార్చ్ 11(వార్త వేదిక సూర్య):
కొండమల్లెపల్లి మండల కేంద్రంలో మార్చి 11 బుధవారం రోజున పశు వైద్య అధికారి గంధం నాగయ్య తన సిబ్బందితో కొలుముంతలపాడు గ్రామపంచాయతీ పరిధిలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ప్రారంభించారు. కార్యక్రమాన్ని జిల్లా అధికారి డాక్టర్ జివి రమేష్ సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి పశువులకు సోకే అత్యంత ప్రమాదకరం వైరస్ అని,ఈ వ్యాధి సోకడం వలన పశువులలో పాల దిగుబడి తగ్గుతుందని, పశువులు అనారోగ్య బారిన పడుతాయని ముందు జాగ్రత్త చర్యగా టీకాలను ప్రతి ఒక్క రైతు వినియోగించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ నిర్మల, గోపాలమిత్ర భూతరాజు సైదులు, మైత్రి పద్మ మరియు రైతులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్‌లోకి భారీగా చేరికలు



నల్లగొండ టౌన్, మార్చి 11(వార్తా వేదిక సూర్య):
నల్లగొండ జిల్లా దేవరకొండలో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ నుంచి బీఆర్ఎస్ లో భారీగా చేరారు. మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య తన అనుచరులు సుమారు 400 మందితో కలిసి గులాబీ కండువాలు కప్పుకున్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు నీళ్లు, రైతుబంధు సాయం, ఎరువులు సరిగా అందడం లేదని.. దీంతో బీఆర్ఎస్ లో చేరాలని నిర్ణయించుకున్నట్లు సర్వయ్య తెలిపారు.

### ఇద్దరు మంత్రులు ఉన్నా అభివృద్ధి జరగలేదు : మంత్రి జగదీష్ రెడ్డి

మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఇద్దరు సీనియర్ మంత్రులున్నా ఏమాత్రం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. సాగర్, ఏఎంఆర్‌పీ ఆయకట్టుకు నీరు ఇవ్వలేకపోతు న్నారని ధ్వజమెత్తారు. నల్లగొండ– రంగారెడ్డి – ఎత్తిపోతల పథకంలో నల్లగొండ జిల్లాకు నీళ్ల రాకుండా కుట్ర జరుగుతుందని ఆరోపించారు. మంత్రులు ప్రతి చిన్న పనికి కూడా హెలికాప్టర్లలో తిరుగుతూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారే తప్ప.. ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు. రాహుల్ గాంధీకి, కేరళ ఎన్నికలకు రాష్ట్ర ప్రజల సొమ్మును 100 కోట్ల రూపాయలను తరలిస్తున్నారని ధ్వజమెత్తారు. ఏఐసీసీ పెద్దలకు తెలంగాణ రాష్ట్రం ఏటీఎంలా మారిందని దేవా చేశారు. కెసిఆర్ అధికారంలో ఉన్న సమయంలో రైతులకు స్వర్ణ యుగంలో ఉండేదని, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత అస్తవ్యస్తంగా మారిందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర నాయక్, పలువురు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# తహసీల్దార్‌కు అరెస్ట్ వారెంట్

నల్గొండ టౌన్ మార్చి 11 (వార్త వేదిక సూర్య)
నల్లగొండ జిల్లాలోని తిరుమలగిరి (సాగర్) మండలంలో ఓ భూవివాదం కేసు పెద్ద దుమారం రేపింది. ఈ కేసులో మండల తహసీల్దార్ అనిల్‌పై హెచ్చార్సీ సీరియస్‌గా స్పందిస్తూ అరెస్ట్ వారెంట్ జారీ చేయ డం ఇప్పుడు జిల్లాలో హాట్ టాపి క్ గా మారింది. ఈ వివాదం ఎలా మొదలైంది అంటే, పూర్వాపరాలు ఇలా ఉన్నాయి.. ఓభూమి తగాదాలో తహసీల్దార్ అనిల్ పక్షపాతంగా వ్యవహరించారని ఆరోపిస్తూ బాధితుడు హెచ్చార్సీని ఆశ్రయించాడు. కేసును విచారించిన కమిషన్, పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని అప్పటికే తహసీల్దార్‌కు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఆ ఆదేశాలను అనిల్ బేఖాతర్ చేయడమే కాకుండా ఒకసారి కాదు, రెండు కాదు పలు మార్లు రిమైండర్లు పంపినా స్పంద న లేకపోవడంతో కమిషన్ అసహనం, ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇక చివరిగా 09 డిసెంబర్ 2025న షరతులతో కూడిన ఉత్తర్వు జారీ చేస్తూ 18 ఫిబ్రవరి 2026 ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు నివేదిక సమర్పించాలని స్పష్టంగా ఆదేశించింది. కానీ ఆ తేదీకి కూడా నివేదిక ఇవ్వకపోవడంతో హెచ్చార్సీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అధికారుల నిర్లక్ష్యాన్ని తేల్చి చెబుతూ చివరికి తహసీల్దార్ అని ల్‌పై అరెస్ట్ వారెంట్ జారీ చేసింది.


### పోలీసులకు కమిషన్ స్పష్టమైన ఆదేశాలు

తిరుమలగిరి సాగర్ మండల తహసీల్దార్‌ను అరెస్ట్ చేయాలని కమిష న్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. 13 ఏప్రిల్ 2026 ఉదయం 11 గంటలకు కమిషన్ ముందు హాజరుపరచాలని కూడా అందులో పేర్కొంది. ఈ క్రమంలోనే కమిషన్ ఒక షరతు కూడాపెడుతూ తహసీల్దార్ సరైన పూచీకత్తులు సమర్పిస్తే అరెస్ట్ అవసరం ఉండకపోవచ్చని తెలిపింది. ఇక ఈ వారెంట్ అమలు చేసిన వివరాల్లో భాగంగా ఎందుకు అమలు కాలేదో తెలియజేస్తూ 13 ఏప్రిల్ 2026లోపు కమిషన్‌కు నివేదిక ఇవ్వాలని పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. ఈ ఘటనతో జిల్లాలోని అధికార వర్గాల్లో కలకలం రేగింది. హెచ్చార్సీ ఇంత కఠినంగా వ్యవహరించడం వల్ల ప్రభుత్వ అధికారుల్లో కూడా టెన్షన్ నెలకొంది.

# దేవరకొండ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బిఆర్ఎస్‌లో చేరికలు

దేవరకొండ మార్చి 11 (వార్తా వేదిక సూర్య):
కాంగ్రెస్ పార్టీ నుంచి బిఆర్ఎస్ పార్టీ లో బారీగా చేరికల సందర్భంగా మరియు కాంగ్రెస్ పార్టీ నుంచి ముఖ్యులు నాయకులు చందంపేట





మండలం మాజీ ఎంపీపీ ముత్యాల సర్వయ్య యాదవ్ దేవరకొండ పట్టణంలోని శివ సాయి గార్డెన్ లో జరిగిన సమావేశంలో మాట్లాడిన మాజీ మంత్రి,సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ రమేష్ నాయక్ బిల్యానాయక్ కిషన్ నాయక్ టీవీ యాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## తిప్పలమ్మగూడెంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



నల్లగొండ బ్యూరో, మార్చి 11 (వార్తా వేదిక సూర్య )
నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల పరిధి లో గల తిప్పలమ్మగూడెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళల సాధికారత, సమాజ అభివృద్ధిలో వారి పాత్రపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు నీరజ మాట్లాడుతూ.. మహిళల పట్ల వివక్ష ఇప్పటికీ వివిధ రకాల్లో కొనసాగుతుండడం దురదృష్టకరమన్నారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాల చొరవ, వివిధ పథకాల వల్ల మహిళా సాధికారత లో దేశం విశేష ప్రగతి సాధించిందని,మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలని ఆమె పిలుపునిచ్చారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి వివిధ రకాలుగా తోడ్పాటు అందించిన గ్రామస్తులు సిరిగిరి లక్ష్మమ్మ, గోలి రంగమ్మ, ప్రేమలత, పద్మ ను సత్కరించారు. కార్యక్రమంలో గ్రామస్థులు సతీష్ రెడ్డి , అశోక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయి కృష్ణవేణి పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



నాంపల్లి, మార్చి 11:(వార్త వేదిక సూర్య)
నలగొండ జిల్లా నాంపల్లి మండల కేంద్రంలోని సాయి కృష్ణవేణి పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఎంతో ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి మరియు ఉపాధ్యాయుల వృత్తిపై అవగాహన కల్పించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పై తరగతుల విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి చిన్న తరగతుల పిల్లలకు పాఠాలు బోధించారు. కొందరు విద్యార్థులు ప్రధానోపాధ్యాయులుగా (ఎవీ), పి.ఇ.టి (రాజు)లుగా మారి పాఠశాల క్రమశిక్షణను మరియు నిర్వహణను పర్యవేక్షించారు. పుస్తకాల్లో చదివే జ్ఞానం కంటే, ప్రత్యక్షంగా బాధ్యతలు చేపట్టడం వల్ల కలిగే “స్వయం అనుభవం” ఎంతో గొప్పదని, ఇది విద్యార్థుల భవిష్యత్తుకు బాటలు వేస్తుందని పాఠశాల చైర్మన్ జయవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. “విద్యార్థులు కేవలం చదువుకే పరిమితం కాకుండా, సమాజంలో ఒక బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడతాయిఅని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ బాలు, ఉపాధ్యాయులు పద్మ, నాగేంద్ర, సోనీ, శివాని, వాణి, ధనలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావును కలిసిన కేవైసీఎస్ రాష్ట్ర కార్యవర్గం

గట్టుప్పల.మార్చి 11.వార్త వేదిక సూర్య:



తెలంగాణ రాష్ట్ర బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావును కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షులు కుండె వెంకటేష్ కురుమ ఆధ్వర్యంలో లో కలిసి కురుమ ల సమస్యల మీద అలాగే కురుమ లకు బీజేపీ పార్టీ లో అవకాశాల మీద అన్ని సమస్యల మీద సుదీర్ఘంగా చర్చించిన కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర కమిటీ నాయకులు. అన్నిటిమీద సానుకూలంగా స్పందించిన రాంచం దర్ రావు భవిష్యత లో కురుమ కులాన్ని ప్రత్యేకంగా గుర్తిస్తాము అని కురుమ ల సమస్యలు ప్రతిపక్షం లో ఉండి అధికార పక్షానికి తెలియచేస్తాం అని హామీ ఇచ్చారు.. ఈ కార్యక్రమం లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌడ రాజ్ కుమార్ కురుమ, ఉపాధ్యక్షులు కొల్లు రమేష్ కురుమ, కోశాధికారి రావుల ఐలయ్య కురుమ,కోడూరు అశోక్ కురుమ ప్రచార కార్యదర్శి, రాష్ట్ర కార్యదర్శి రావుల ఐలయ్య కురుమ, కాల్నే మల్లేశం కురుమ ఎల్బీనగర్ అధ్యక్షులు, బాలం శ్రీనివాస్ కురుమ వర్కింగ్ ప్రెసిడెంట్, మందుల విద్యాసాగర్ కురుమ ప్రధాన కార్యదర్శి ఎల్బీనగర్, బండారి శ్రీశైలం కురుమ ఉపాధ్యక్షులు, కడగంచి మల్లేశం కురుమ ఉపాధ్యక్షులు,ఎమ్మె నరేష్ కురుమ ఉపాధ్యక్షులు, మాలిగ శ్రీశైలం కురుమ, కడగంచి శంకర్ కురుమ తదితరులు పాల్గొన్నారు..

## వావిల్ కోల్ గ్రామం ప్రాథమిక పాఠశాలలో సెల్ఫ్ గవర్నమెంట్



దేవరకొండ మార్చి 11 (వార్త వేదిక సూర్య):
దిండి (గుండ్లపల్లి) మండలం వావిల్ కోల్ గ్రామం ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులైనారు నాలుగవ తరగతి విద్యార్థిని పూర్వీక ప్రిన్సిపాల్ అయిన సందర్భంగా బిఎస్పి పార్టీ నల్గొండ జిల్లా ఈసీ మెంబర్ జుట్టు సతీష్ బహుజన విద్యార్థినికి ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటాన్ని బహుకరించారు వారిని ఆనందపరిచినారు.



# కృష్ణానదిలో జారిపడి అన్నదమ్ములు మృతి

**చింత్రియాల గ్రామ సమీపంలోని ఘటన**

నల్లగొండ టౌన్ మార్చి 11 (వార్తా వేదిక సూర్య)

బర్రెలను మేపేందుకు వెళ్లిన ఇద్దరు అన్నదమ్ములు కృష్ణానదిలో జారిపడి మృతి చెందిన విషాద సంఘటన సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండలంలోని చింత్రియాల గ్రామంలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చింత్రియాల గ్రామానికి చెందిన సైదు హుస్సేన్ ఇద్దరు కుమారులు సమీర్ (15), సద్దాం (13) లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని పల్నాడు జిల్లా చిలకలూరిపేట సమీపంలో ఉర్దూ మీడియం మాదర్సా పాఠశాలలో చదువుతున్నారు. రంజాన్ సెలవులు రావడంతో స్వగ్రామమైన చింత్రియాల గ్రామానికి వచ్చారు. ఈ సెలవు రోజుల్లో అన్నదమ్ములు ప్రతిరోజులాగే మంగళవారం బర్రెలను మేపేందుకు కృష్ణానది ఒడ్డుకు వెళ్లారు. బర్రెలకు నీరు తాగించేందుకు కృష్ణానది దగ్గరికి తీసుకెళ్తున్న సమయంలో ఒక్కసారిగా సద్దాం జారి నదిలో పడిపోయాడు. అతడిని కాపాడేందుకు అన్న సమీర్ కూడా వెంటనే నదిలోకి దిగాడు. అయితే నది లోతు ఎక్కువగా ఉండడంతో ఇద్దరూ నీటిలో మునిగిపోయారు. ఈ ఘటనను గమనించిన కుటుంబ సభ్యులు, గ్రామస్థులు, మత్స్యకారులు కలిసి చాలా సేపు నదిలో వెతికారు. అయినప్పటికీ మంగళవారం మృతదేహాలు లభ్యం కాలేదు. బుధవారం ఎన్.డి.ఆర్.ఎఫ్ బృంధం, మత్స్యకారులు, స్థానికులు, పోలీసులు నదిలో సహాయక చర్యలు చేపట్టి ఇరువురి మృతదేహాలను బయటకు తీశారు. ఈ సంఘటనతో మృతుల కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. గ్రామంలో దుఃఖ వాతావరణం నెలకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

# జి.భీమనపల్లి ఎంపియుపిఎస్ పాఠశాలలో ఘనంగా స్వపరిపాలన దినోత్సవ వేడుకలు

**ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ కసిరెడ్డి శ్రావణి శ్రీనివాస్ రెడ్డి**



దేవరకొండ మార్చి 11 (వార్త వేదిక సూర్య):

గుడిపల్లి మండల పరిధిలోని జి.భీమనపల్లి ఎంపియుపిఎస్ పాఠశాలలో బుధవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. బిసీనియర్ విద్యార్థులు, ప్రధానోపాధ్యాలుగా, ఉపాధ్యాయులుగా, సర్పంచ్ గా,జిల్లా అధికారులుగా,ప్రజా ప్రతినిధులుగా, విద్యార్థులు ఒక్క రోజు పాఠశాల,గ్రామ,పాలనను అలరించారు. బాల్య దశలోనే బాధ్యతాయు తమైన నిర్ణయాలు తీసుకోవడం,పాఠశాల నిర్వహణను అర్థం చేసుకోవడం, వంటి అనుభవాలు రుచి చూశారు. కార్యక్రమములో మండల ఎంఈఓ శ్రీనయ్య గారు, పాఠశాల ప్రాధానోపాధ్యలు పెద్దిరెడ్డి ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ నివాసితుల సమస్యపై మానవ హక్కుల కమిషన్‌కు పిర్యాదు

మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :



ప్రజా సమస్యలను నిర్మాణాత్మక పౌర భాగస్వామ్యం ద్వారా పరిష్కరించడంపై దృష్టి పెట్టుతూ, సామాజిక-రాజకీయ సంబంధాలలో సమతుల్యతను స్థాపించి సమాజాన్ని బలోపేతం చేయాలనే లక్ష్యంతో ఏర్పడిన స్వచ్ఛంద సంస్థ ది సిటిజన్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ లో పిర్యాదు దాఖలు చేసినట్లు సంస్థ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు తెలిపారు. మానవ హక్కుల రక్షణ చట్టం, 1993 లోని సెక్షన్-12 కింద ఈ పిర్యాదు సమర్పించబడినట్లు ఆయన వివరించారు. హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డ్ డివిజన్-18 అధికారులు ముందస్తు నోటీసులు, సరైన విచారణ, పారదర్శక మీటర్ ధృవీకరణ లేదా స్పష్టమైన బిల్లింగ్ రికార్డులు లేకుండానే దాదాపు ఐదు సంవత్సరాల కాలానికి సంబంధించిన పునరావృత నీటి బిల్లులను మణికొండ, పుప్పాలగూడ, నెక్నాంపూర్ ప్రాంతాల నివాసితులకు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. 2019కు ముందు ఈ ప్రాంతాలు గ్రామ పంచాయతీ బల్క్ సరఫరా వ్యవస్థ కింద నీటి కనెక్షన్లు పొందగా, ఆ తరువాత అనేక సంవత్సరాల పాటు నివాసితులకు సాధారణ నెలవారీ లేదా ఆవర్తన బిల్లులు జారీ చేయలేదని పేర్కొన్నారు. అయితే అక్టోబర్-2025లో అకస్మాత్తుగా ఐదు సంవత్సరాల బకాయిలను ఒకేసారి చెల్లించాలని డిమాండ్ చేయడం, వెంటనే చెల్లించకపోతే నీటి సరఫరాను నిలిపివేస్తామని హెచ్చరించడం అన్యాయమని ఆయన విమర్శించారు. ఈ విధమైన రికవరీ చర్యలు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్-21 కింద హామీ ఇచ్చిన జీవించే ప్రాథమిక హక్కులో భాగమైన తాగునీటి హక్కుకు భంగం కలిగిస్తున్నాయని, అలాగే సహజ న్యాయ సూత్రాలను కూడా ఉల్లంఘిస్తున్నాయని కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. బలవంతపు రికవరీ చర్యలను తక్షణం నిలిపివేయాలని మధ్యంతర ఉపశమనం ఇవ్వాలని కూడా కమిషన్‌ను కోరినట్లు పేర్కొన్నారు.అదే విధంగా గత ఐదు సంవత్సరాల బిల్లింగ్ రికార్డులపై స్వతంత్ర ఆడిట్ నిర్వహించాలని, ఏకపక్ష రికవరీ చర్యలను నిలిపివేయాలని, విచారణ పూర్తయ్యే వరకు నీటి సరఫరాను నిలిపివేయ కూడదని పిర్యాదులో కోరినట్లు తెలిపారు. ప్రస్తుత నీటి వినియోగానికి సంబంధించిన సహేతుకమైన చార్జీలను చెల్లించేందుకు నివాసితులు సిద్ధంగా ఉన్నారని కూడా సంస్థ స్పష్టం చేసింది.

# రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి కాంగ్రెస్ నేతల శుభాకాంక్షలు



మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :

రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని శంషాబాద్ మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచ్ గడ్డం శేఖర్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేం నరేందర్ రెడ్డి ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు జలపల్లి నరేందర్ , మున్సిపల్ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ పాల్గొన్నారు.







# వచ్చే ఎన్నికల కోసం కాకుండా వచ్చే తరాల భవిష్యత్తు కోసం ఆలోచించే వాడే నాయకుడు

**ప్రతి మహిళకు గౌరవం, భద్రత, ఆర్థిక బలం కల్పించే దిశగా**

**నిరంతరం కృషి చేస్తున్నాం: నేనావత్ బాలు నాయక్**

దేవరకొండ మార్చి 11 (వార్త వేదిక సూర్య):

పిఏ పల్లి మండలంలోని రంగారెడ్డిగూడెం, మేడారం గ్రామాలలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన 10.00 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న మహిళా సమాఖ్య సంఘ భవన నిర్మాణ పనులకు అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేసిన దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలు నాయక్ అంగడిపేట గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొని, ఇంటి యజమానికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది పిఏ పల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును అధికారులతో కలిసి ప్రారంభించడం జరిగింది. పిఏ పల్లి మండలంలోని పిల్లిగుండ్ల తండా, రాంపురం గ్రామాలలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు అధికారులు,ప్రజా ప్రతినిధులతో కలిసి శంకుస్థాపన చేయడం జరిగింది. పిఏ పల్లి మండలంలోని తిరుమలగిరి గ్రామంలో ఇటీవల మరణించిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అంతిరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పరచడమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత పాటించాలని అధికారులకు సూచించి, నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళా సమాఖ్య సంఘ భవనం మహిళా సంఘాల కార్యకలాపాలకు ఈ భవనం ఉపయోగపడే విధంగా అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు. మహిళల సాధికారతకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, స్వయం సహాయక సంఘాల ద్వారా మహిళలు ఆర్థికంగా మరింత బలపడాలని ఆయన అన్నారు. గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, ఈ భవనం ద్వారా మహిళా సంఘాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు మరియు ఇతర సామాజిక కార్యక్రమాలు నిర్వహించడానికి అనుకూలంగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదలకు గౌరవప్రదమైన జీవనం కల్పించేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు. పేదల జీవితాల్లో వెలుగులు నింపే ఈ పథకం ద్వారా అనేక కుటుంబాల సొంతింటి కల సాకారం అవుతుందని తెలిపారు కొత్త ఇంటిలో లబ్ధిదారులు ఆనందంగా, ఆరోగ్యంగా జీవించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మండల ముఖ్య నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ గ్రామాల సర్పంచులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.








# ప్రభుత్వ పథకాలకు రుణాలకోసం డీసీసీబీ చొరవచూపాలి

**నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్**



నల్గొండ టౌన్ మార్చ్ 11 (వార్త వేదిక సూర్య)

నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ద్వారా రైతులకు పంట రుణాలతో పాటు, స్వయం సహాయ క మహిళ సంఘాలకు ,ఇందిరమ్మ గృహ ల బ్ధిదారులకు రుణపంపి ణీ లో చొరవచూపాలని జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ అన్నారు. బు ధవారం జిల్లా సహకార కేంద్ర బ్యాం కు సమావేశ మందిరంలో నిర్వ హించిన సాధారణ సర్వసభ్య స మావేశానికి ఆయన ముఖ్యఅతి థిగా హాజరయ్యారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు ఇస్తున్న ప్ప టికీ లబ్ధిదారు ముందుగా బేస్మెంట్ వరకు నిర్మించుకోవలసి ఉన్నందు న,లబ్ధిదారులు పేదవారైనందున బేస్మెంట్ వరకు నిర్మించుకునేం దుకు తక్కువ వడ్డీకి రుణాలు ఇచ్చే అవకాశాన్నిపరిశీలించాలని కలెక్టర్ అన్నారు. ఈ విషయంలో డిసిసి బ్యాంక్ మే నేజర్లు చొరవ చూపించాలని కో రా రు. ఇందిర మహిళ శక్తి కార్యక్రమం కింద జిల్లాలోని స్వయం సహా య క మహిళా సంఘాలు అనేక కార్య క్రమాలను అమలు చేస్తున్నా య ని, ఇందులో భాగంగా వారికి త క్కువ వడ్డీకి రుణాలు ఇచ్చినట్ల యితే ఎక్కువమంది గ్రూప్ సభ్యు లు రుణ సౌకర్యం పొంది లాభప డేందుకు అవకాశం ఉందని, ఈ ది శగా చర్యలు తీసుకోవాలని, అం తేకాక జిల్లా సహకార కేంద్ర బ్యాం కు ద్వారా ఇచ్చే రుణాలపై పెద్ద ఎ త్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. నల్గొండ జిల్లాలో దాన్యంతో పా టు వివిధ రకాల వ్యవసాయ ఉ త్ప త్తులు పెద్ద ఎత్తున పండించడం జ రుగుతున్నదని, అందువల్ల ఆయా అనువైన ప్రదేశాలలో కోల్డ్ స్టోరేజ్ లు, ఆహార ఉత్పత్తులు నిల్వ ఉం చుకునేందుకు ఉండే అవకాశాల ను పరిశీలించి వారికి రుణ సౌక ర్యం అందించాలని, డిసిసి బ్యాంక్ ఆధ్వర్యంలో స్థలాలను గుర్తించి గో డౌన్ నిర్మించే విధంగా చర్యలు చేప ట్టాలని అన్నారు. రబీ దాన్యం కొ నుగోలు ప్రారంభమవుతున్న దృ ష్ట్యా పిఎసిఎస్ ల ద్వారా నిర్వ హించే ధాన్యం కొనుగోలుకు సం బంధిత సొసైటీలు ముందే ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి ధాన్యం కొనుగోలుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ చెప్పారు. అంతకుముందు నల్గొండ జిల్లా కేం ద్ర సహకార బ్యాంకు సీఈవో శంక ర్రావు మాట్లాడుతూ 1917 లో ప్రా రంభమైన నల్గొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు 108 సొసైటీలతో అ భివృద్ధి పథంలో ముందుకు సాగు తున్నదని, 1000 కోట్ల అభివృద్ధిని సాధించిందని తెలిపారు. ఈ సంద ర్భంగా ఆయన డిపాజిట్లు, రుణా లు, రైతులకు, గృహ నిర్మాణానికి, విద్యార్ణాలు, వ్యక్తిగత రుణాలు, తదితర రంగాలలో ఇచ్చిన రుణా లు, తదితర అంశాలను వివరించా రు. జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, యాదాద్రి, భువనగిరి జి ల్లా, సూర్యాపేట డిసిఒలు రమణ, ప్రవీణ్, డిసిసి బ్యాంకు డిడిఎం త దితరులు ఉన్నారు.

# రాజ్యసభ సభ్యుడిగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డికి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుభాకాంక్షలు





మైలర్ దేవ్ పల్లి,మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :

రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డిని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా వారి నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. రాజ్యసభ సభ్యుడిగా ఆయన విజయవంతంగా సేవలు అందిస్తూ రాజ్యసభలో తెలంగాణ గళాన్ని బలంగా వినిపించాలని, రాష్ట్రానికి సంబంధించిన సమస్యలను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆకాంక్షించారు.ఈ సందర్భంగా వేం నరేందర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ప్రజలకు మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు.

# మణికొండ జలమండలి మేనేజర్ మాజిద్‌కు శుభాకాంక్షలు తెలిపిన రామకృష్ణ రెడ్డి



మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :

మణికొండ జలమండలిలో నూతనంగా మేనేజర్‌గా బాధ్యతలు స్వీకరించిన మాజిద్‌ను మణికొండ మున్సిపాలిటీ మాజీ ఫ్లోర్ లీడర్ కొండకల్ల రామకృష్ణ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన బాధ్యతలు స్వీకరించిన మాజిద్ ప్రజలకు మంచి సేవలు అందిస్తూ తన బాధ్యతలను విజయవంతంగా నిర్వహించాలని వారు ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ శ్రీరాములు, నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్, నాయకులు శ్రవణ్ కుమార్, గంగాధర్, శివగంగ తదితరులు పాల్గొన్నారు.

# హ్యాండ్ బాల్ క్రీడాకారులు రాష్ట్రస్థాయిలో రాణించాలి



నల్లగొండ బ్యూరో, మార్చి 11 (వార్తా వేదిక సూర్య)

ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సీనియర్ పురుషుల హ్యాండ్ బాల్ జిల్లా జట్టు ఎంపిక కు జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ అవుట్డోర్ స్టేడియంలో సెలక్షన్లు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లగొండ జిల్లా యువజన, క్రీడల అభివృద్ధి అధికారి మహమ్మద్ అక్బర్ అలీ ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉమ్మడి నల్లగొండ జిల్లా పురుషుల హ్యాండ్ బాల్ జట్టు రాష్ట్ర స్థాయి పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండ జిల్లా ను ప్రథమ స్థానంలో నిలపాలని వారి కోరారు. క్రీడాకారులు ఉన్నతమైన లక్ష్యాలను ఎంచుకొని లక్ష్య సాధన కోసం కష్టపడుతూ ఉన్నత స్థాయికి ఎదగాలని క్రీడాకారులకు సూచించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు ఈనెల 13 నుండి 15 వరకు హైదరాబాద్ లోని చింతల్ బస్తీలో జరిగే 54 వ సీనియర్ పురుషుల తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్ షిప్ లో పాల్గొంటారని ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు రామాంజనేయులు, నరేష్, ప్రేమ్ చశీద్, అనిల్, శ్రీకాంత్, వెంకటేష్, రమేష్,భాస్కర్, మహేష్, ప్రభాకర్, సందీప్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.





# మున్సిపల్ ఉపాధ్యక్షురాలు ఇందిరా దేవి రెడ్డి ఆధ్వర్యంలో సబితమ్మకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు



మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య)

అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని, మణికొండ మున్సిపాలిటీ ఉపాధ్యక్షురాలు ఇందిరా దేవి రెడ్డి ఆధ్వర్యంలో మహిళా నేతలు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి సమక్షంలో సబితమ్మకు పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇందిరా దేవి రెడ్డి మాట్లాడుతూ.. మహిళా సాధికారతకు సబితా ఇంద్రారెడ్డి ఒక నిదర్శనమని, వారి మార్గదర్శకత్వంలో మణికొండ మున్సిపాలిటీ పరిధిలో మహిళల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు. రాజకీయాల్లో మహిళల భాగస్వామ్యం పెరగాలని, ప్రతి మహిళా తన శక్తిని చాటాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు పట్లోళ్ల రూపా రెడ్డి, సెక్రటరీ అంజలి, విజయ, మరియు నార్సింగి సర్కిల్ పరిధిలోని పలువురు మహిళా నాయకులు పాల్గొన్నారు.



# దేశంలో జనాభానే అన్నింటికీ ప్రామాణికం కానుంది

## కలెక్టర్ చంద్రశేఖర్




**నల్గొండ టౌన్.మార్చి 11, (వార్త వేదిక సూర్య)**

జనాభా అన్నింటికీ ప్రామాణికం కానుందని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ కీలక వ్యాఖ్య చేశారు.బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో 2027 జనగణనపై ఏర్పా టు చేసిన 3 రోజుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక దేశానికి జనగణన అ తి ముఖ్యమని, ముఖ్యంగా దేశ అ భివృద్ధి జనాభాపైనే ఆధారపడి ఉంటుందని, ప్రజలకు అవసర మై న పథకాల రూపకల్పనలో అలాగే ఇతర అంశాలలో జనాభా కీలక పా త్ర వహిస్తుందన్నారు. అన్నింటికీ ప్రామాణికం జనాభానే అని, ఆ ప్రాంత జనాభాను బట్టి నిధుల కే టాయింపు, అభివృద్ధి ఆధారపడి ఉశీటుందని, అందువల్ల జనగణ ను అందరూ సీరియస్ గా తీ సు కోవాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన త ర్వాత మొదటిసారిగా జనగణన చేపట్టడం జరుగుతున్నదని, జన గణకై ప్రభుత్వం జారీ చేసిన ని య మ నిబంధనలు, హ్యాండ్ బుక్స్ అ న్నిటిని జాగ్రత్తగా చదు వుకోవాల ని చెప్పారు. జనగణన రెండు వి భాగాలుగా నిర్వహించడం జరుగుతుందని,కుటుంబాలు, మనుషుల లెక్కలు సేకరించడం జ రుగుతుందన్నారు. 2027 జనగణనలో భాగంగా డిజి టల్ పద్ధతిలో జనగణన నిర్వహిం చడం జరుగుతుందని, సరైన స మాచారంతో జనగణన చేపట్టాల ని ఆయన కోరారు. జిల్లాలోని తి ప్పర్తి మండలంలో పైలట్ ప్రాజెక్టు పద్ధతిన జనగణన నిర్వహించడం జరిగిందని, ఎన్నికల మాదిరిగానే జనగణనను నిర్వహించాల్సిన అ వసరం ఉందని తెలిపారు. జనగ ణనకుగాను అవసరమైన టెక్నిక ల్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, ఎ న్యుమరేటర్లను నియమించాలని, చురుకైన వ్యక్తులను నియమించా లని ఆయన ఆదేశించారు. రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీని వాస్ మాట్లాడుతూ తహసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు చార్జ్ ఆఫీ సర్లుగా ఉన్నందున సరైన వ్యక్తు ల ను సూపర్వైజర్లుగా నియమించా లని, ఆరుగురు ఎన్యూమరేటర్లకు ఒక సూపర్వైజర్ ను నియమించా లని, మార్చి 31 నాటికి వీరిని నియామకం పూర్తిచేయాలని, అలాగే ఈ నెల 12లోగా టెక్నికల్ అసిస్టెంట్లను నియమించాలని, ఈనెల 21 నుంచి 23 వరకు టెక్నికల్ అసిస్టెంట్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి 600 నుండి 700 జనాభాకు ఒక ఏన్యూమరేటర్ ను నియమించడం జరుగుతుందని ఆ యన వెల్లడించారు. రాష్ట్ర సెన్సెస్ డైరెక్టర్ కార్యాలయ జాయింట్ డైరెక్టర్ రఘు మాట్లాడు తూ జనగణనలో సూపర్వైజర్ తో పాటు, ఎన్యూమరేటర్లు, చార్జ్ ఆఫీ సర్ల పాత్ర కీలకమని అన్నారు. జన గణనను ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించేందుకు ఎప్పటిక ప్పుడు మానిటర్ చేయాలని, 20 11లో నిర్వహించిన జనగణన 16 సంవత్సరాల తర్వాత తిరిగి ఇప్పు డు నిర్వహించడం జరుగుతున్న దని, ఈ విడత యాప్ లో ఎన్యు మరషన్ చేయడం జరుగుతుం దని, సూపర్వైజర్లు కూడా ఆన్లై న్లో నే వీటిని సరి చూసుకోవచ్చు అని, పోర్టల్ లో డీటెయిల్స్ అన్ని నమో దు చేయవలసి ఉ ంటుందని, జన గణన డేటా కరెక్ట్ గా ఉండేలా చూ సుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని తెలిపారు. ఈ శిక్షణ కా ర్య క్రమంలో ఆర్డీవోలు, మున్సిపల్ క మిషనర్లు, ఎంపీడీవోలు, తాసిల్దా ర్లు తదితరులున్నారు.







# అత్తాపూర్‌లో భూపోరాటం: హైడ్రా రంగప్రవేశం!

- రాత్రికి రాత్రే షెడ్ల నిర్మాణం.. కలెక్టరేట్ కార్యాలయం ముందే కబ్జా పర్వం
- ఆందోళనలో ఉన్న స్థానికుల వద్దకు సడెన్ ఎంట్రీ ఇచ్చిన కమిషనర్ రంగనాథ్, ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :**

రాజధాని నగరంలోని అత్తాపూర్ రాంబాగ్ ప్రాంతంలో ప్రభుత్వ భూమి కబ్జా వ్యవహారం తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. వందల సంఖ్యలో తరలివచ్చిన స్థానికులు భూమిని కాపాడాలంటూ భారీ ధర్నాకు దిగారు. ఈ క్రమంలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరియు స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఆందోళన ఒక్కసారిగా మలుపు తిరిగింది. అత్తాపూర్ రాంబాగ్ సర్వే నెంబర్ 354/2, 354/4 పరిధిలోని విలువైన ప్రభుత్వ భూమిని ఒక వర్గానికి చెందిన సుమారు 100 నుండి 200 మంది వ్యక్తులు ఒక్కరోజులోనే చుట్టూ రేకుల షెడ్లు వేసి ఆక్రమించుకున్నారు. విచిత్రమేమిటంటే, ఈ కబ్జా పర్వం ప్రభుత్వ కార్యాలయాల ముక్కు ముందే సాగింది. ఆర్డీఓ ఆఫీస్ కు కేవలం 100 మీటర్లు, జీహెచ్ఎంసీ వార్డ్ ఆఫీస్ కు 10 మీటర్లు,ఎండోమెంట్ ఆఫీస్ కు 50 మీటర్ల దూరంలోనే ఈ ఆక్రమణలు జరిగాయి. అధికారుల ప్రోద్బలంతోనే ఈ అక్రమ నిర్మాణాలు జరుగు తున్నాయని స్థానికులు బాహాటంగానే ఆరోపి స్తున్నారు. న్యాయం చేయాలంటూ రోడ్డెక్కిన కాలనీవాసులు ఈ ఆక్రమణపై కలెక్టర్, ఎమ్మార్వో మరియు పోలీసులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేకపోవడంతో అత్తాపూర్ రాంబాగ్, హైదర్ గూడ, పాండురంగ నగర్, ఉప్పరపల్లి కాలనీల ప్రజలు ఏకమయ్యారు. బుధవారం ఉదయం కబ్జాకు గురైన స్థలం వద్దే బైఠాయించి నిరసన తెలిపారు. హైడ్రానే మాకు న్యాయం చేయాలి.. ప్రభుత్వ భూమిని కాపాడాలి" అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. రంగంలోకి కమిషనర్ రంగనాథ్: హామీ ఇచ్చిన ఎమ్మెల్యే ప్రజల ఆందోళన తీవ్రమవడంతో హైడ్రా కమిషనర్ రంగనాథ్ మరియు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అనూహ్యంగా ధర్నా ప్రాంతానికి వచ్చారు. రెండు వర్గాలతో సుదీర్ఘంగా మాట్లాడి పూర్తి వివరాలు సేకరించారు.ఈ భూమిని కాపాడే బాధ్యత మాది.. త్వరలోనే దీనిపై కఠిన చర్యలు తీసుకుంటాం అని కమిషనర్ రంగనాథ్ ప్రజలకు స్పష్టమైన హామీ ఇచ్చారు. ప్రభుత్వ భూమిని రక్షించేందుకు కాలనీ వాసులు చూపిన చొరవను ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రశంసించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఆ భూమిని ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు. అధికారుల హామీతో కాలనీవాసులు ప్రస్తుతానికి శాంతించినప్పటికీ, చర్యలు తీసుకోవడంలో జాప్యం జరిగితే పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



# సీఎం మేనల్లుడి సంస్థలో భారీ అక్రమ మైనింగ్

## బీఆర్ఎస్ నేతల సంచలన ఆరోపణలు

పది ఎకరాల లీజు.. 17 ఎకరాల్లో తవ్వకాలు

కోకాపేట 'భాగ్యలక్ష్మి మినరల్స్' క్రషర్ ప్లాంట్‌ను పరిశీలించిన బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ

తెలంగాణ కాంగ్రెస్ ఢిల్లీకి ఏటీఎంలా మారింది: ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికార బలంతో అక్రమాలకు తెరలేపిందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మేనల్లుడికి చెందిన సంస్థ నిబంధనలను ఉల్లంఘించి భారీ ఎత్తున మైనింగ్ సాగిస్తోందని బీఆర్ఎస్ నేతలు ఆరోపించారు. రంగారెడ్డి జిల్లా కోకాపేట నియో పోలీస్ స్టేషన్ సమీపంలోని 'భాగ్యలక్ష్మి మినరల్స్ క్రషర్ కంపెనీ'లో జరుగుతున్న అక్రమ తవ్వకాలపై బుధవారం బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ క్షేత్రస్థాయిలో పర్యటించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మీడియాతో మాట్లాడుతూ సంచలన విషయాలు వెల్లడించారు. ప్రభుత్వం నుంచి కేవలం 10 ఎకరాలకు మాత్రమే లీజు అనుమతులు పొంది, వాస్తవానికి 17 ఎకరాల విస్తీర్ణంలో అక్రమంగా మైనింగ్ చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఈ సంస్థ సాక్షాత్తూ ముఖ్యమంత్రి మేనల్లుడిదేనని, అందుకే అధికారులు కూడా చూసీచూడనట్లు వ్యవహ రిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం ఢిల్లీకి ఒక "ఏటీఎం"లా మారిందని, ఇక్కడి సహజ వనరులను దోచుకుంటూ పంపిస్తున్నారని ఆయన మండిపడ్డారు.బీఆర్ఎస్ నిజనిర్ధారణ కమిటీ సభ్యులు ప్లాంట్ కార్యకలాపాలను, తవ్వకాలు జరిగిన ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. ఈ అక్రమ మైనింగ్‌పై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్‌తో పాటు బీఆర్ఎస్ జనరల్ సెక్రటరీ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్, ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే స్థానిక నేతలు నార్సింగ్ మున్సిపల్ అధ్యక్షుడు కె. విష్ణువర్ధన్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షుడు ముక్తార్, విట్టల్ రెడ్డి, గణేష్ ముదిరాజ్, మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, హనుమాన్ తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అప్పుల భాధతో ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికుడు బాలరాజు కుటుంబాన్ని ఆదుకోవాలి

## చేనేత కార్మిక సంఘం కార్యదర్శి గుండు వెంకటనర్సు




**మోత్కూరు, మార్చి 11 ( వార్తా వేదిక సూర్య ):**

చేనేత వృత్తిలో సరైన ఉపాధి లేక అప్పులపాలై ఆత్మహత్య చేసుకున్న రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు మిర్యాల బాలరాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ నూలు రంగుల ధరలు పెరిగి నేసిన బట్టలు అమ్మకాలు లేక అప్పులపాలై చేనేత కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఇందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. . నూలు రంగులపైనే కాదు నేసిన బట్టలపై కూడా జీఎస్టీ పేరుతో పన్నులు వేసి చేనేత పరిశ్రమను ప్రధాని మోడీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని ఆరోపించారు. ఎన్నికల ముందు చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని, చేనేత రుణమాఫీ, నేతన్న భరోసా, ఏడాదిన్నర గడచిన అమలుకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆకాల మరణించిన చేనేత కుటుంబాలకు ఏళ్లు గడుస్తున్న ఎక్స్ గ్రేషియా బాధిత కుటుంబాలకు అందడంలేదని విమర్శించారు. బాలరాజు కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవడంతో పాటు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చర్యలు చేపట్టాలని వెంకటనర్సు డిమాండ్ చేశారు.

# రాజేంద్రనగర్ జోన్‌లో మున్సిపల్ కార్మికుల ప్రాణాలతో చెలగాటం

## అధికారులపై ఏఐటీయూసీ ఆగ్రహం



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :**

రాజేంద్రనగర్ జోన్ పరిధిలో మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికుల ప్రాణాలతో అధికారులు చెలగాట మాడుతున్నారని తెలంగాణ కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. నేషనల్ హైవే పై ఎలాంటి భద్రతా చర్యలు లేకుండా పారిశుద్ధ్య కార్మికులతో పనులు చేయించడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బుధవారం తెల్లవారుజామున మేడ్చల్ జిల్లా జవహర్ నగర్‌లో పారిశుద్ధ్య విధులు నిర్వహిస్తున్న కార్మికులపైకి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టిందని తెలిపారు. ఈ ఘటనలో ఒక కార్మికుడు గాయపడగా, మరొకరు తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో ప్రాణాపాయ స్థితిలో చికిత్స పొందుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ పారిశుద్ధ్య ఇన్‌చార్జి డిఈఈ రాంచందర్ రాజు, ఏఈఈ రాజేష్‌లతో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి వనంపల్లి జైపాల్ రెడ్డి మాట్లాడినట్లు తెలిపారు. నేషనల్ హైవేపై ప్రమాదాలు జరిగితే పూర్తి బాధ్యత అధికారులదేనని, బాధిత కుటుంబాలకు నష్టపరిహారం అందించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బెంగళూరు నేషనల్ హైవే మీదుగా శంషాబాద్ ఎయిర్‌పోర్ట్ వైపు మరియు హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలు గంటకు 120--130 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో కార్మికులతో సెంటర్ డివైడర్లపై పనులు చేయించడం ప్రమాదకరమని అన్నారు. ఇప్పటికే రాజేంద్రనగర్ జోన్ పరిధిలో పలువురు కార్మికులు ప్రమాదాలకు గురై ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. అధికారులు ఇప్పటికైనా నేషనల్ హైవేపై సెంటర్ డివైడర్లలో పారిశుద్ధ్య పనులు స్వీపింగ్ మిషన్ల ద్వారా చేయించాలని డిమాండ్ చేశారు. కార్మికులతో విధులు నిర్వహిం చడంపై తమకు అభ్యంతరం లేదని, అయితే వారి ప్రాణాలకు హాని కలగకుండా భద్రత కల్పిస్తూ పనులు చేయించాలని సూచించారు. లేక పోతే యూనియన్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



# నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జోనల్ కమిషనర్‌ను కలిసిన మాజీ కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, మార్చి 11(వార్త వేదిక సూర్య)**




సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మంగతాయారు ను బుధవారం మాజీ కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్‌కు సంబంధించిన పలు సమస్యలను ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జోనల్ కమిషనర్‌ను కోరారు. అనంతరం డాక్టర్ హేమ సామల డివిజన్‌లోని శ్రీనివాస్ నగర్ ప్రాంతంలో పర్యటించారు. వేసవి కాలం సమీపిస్తున్న నేపథ్యంలో బోర్లను మరమ్మతులు చేయించి ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే పలు ప్రాంతాల్లో డ్రైనేజీ ఓవర్ ఫ్లో సమస్యలపై స్థానిక ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని, వాటిని గుర్తించి తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జీహెచ్ఎంసీ శానిటేషన్ ఏఈ వినయ్ తో కలిసి సమావేశమై డివిజన్‌లోని శానిటేషన్ సమస్యలపై చర్చించారు. అదేవిధంగా జీహెచ్ఎంసీ ఏఈ వేణు గారితో సమావేశమై డివిజన్‌లో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి, డిఈ మాధవి, ఏ ఈ వేణు, శ్రీనివాస్ సెక్షన్ జలమండలి మేనేజర్ శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు మూర్తుజ తదితరులు పాల్గొన్నారు.

# నిరాధార ఆరోపణలు చేస్తే ఊరుకోం

## ఎమ్మెల్యే నవీన్ యాదవ్ హెచ్చరిక

కొకపేట్ నియోపోలిస్‌లో అక్రమ క్రషర్ల ఆరోపణలపై

బీఆర్ఎస్ నేతలపై ధ్వజం




**మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :**

కొకపేట్ నియోపోలిస్ ప్రాంతంలో అక్రమంగా కంకర క్రషర్లు నడుపుతున్నారంటూ బీఆర్ఎస్ నాయకులు దాసోజు శ్రవణ్, ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్ చేసిన ఆరోపణలను జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి నవీన్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం కొకపేట్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాజకీయ ప్రయోజనాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వంపై బురద జల్లడమే లక్ష్యంగా బీఆర్ఎస్ నేతలు పనిచేస్తున్నారని మండిపడ్డారు. సదరు సంస్థ అన్ని ప్రభుత్వ నిబంధనలకు లోబడి, సరైన అనుమతులతోనే తన కార్యకలాపాలను నిర్వహిస్తోందని నవీన్ యాదవ్ స్పష్టం చేశారు. కొకపేట్ నియోపోలిస్ ప్రాంతంలో అక్రమ మైనింగ్ జరుగుతోందనడం పూర్తిగా అవాస్తవం. పారదర్శకంగా జరుగుతున్న పనులపై కావాలనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని ఆయన పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు తమ ఉనికిని కాపాడుకోవడానికి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని, ముఖ్యమంత్రి మేనల్లుడిని లక్ష్యంగా చేసుకోవడం అందులో భాగమేనని విమర్శించారు. వాస్తవాలు తెలుసుకోకుండా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా మాట్లాడటం సరికాదన్నారు. ఇప్పటికైనా చేసిన ఆరోపణలను వెంటనే ఉపసంహరించుకోవాలని, లేనిపక్షంలో తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జల్‌పల్లి డివిజన్ శ్రీరామ కాలనీలో దాడి గణపతి చించోలేపై దుండగుల బెదిరింపులు



**మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :**

జల్‌పల్లి డివిజన్ పరిధిలోని శ్రీరామ కాలనీలో గణపతి చించోలేపై కొంతమంది దుండగులు అర్ధరాత్రి దాడి నిర్వహించిన ఘటన చోటుచేసుకుంది. ఈ విషయాన్ని బాధితుడు గణపతి చించోలే వెల్లడించారు. శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా తన ఇంటి వద్ద మరియు శ్రీరామ కాలనీలో ఏర్పాటు చేసిన బ్యానర్లను కొంతమంది చింపేసిన ఘటనకు సంబంధించిన వీడియో తన ఇంటి ముందు సీసీ కెమెరాలో రికార్డు అయ్యిందని ఆయన తెలిపారు. ఆ దృశ్యాలను పార్టీ పెద్దలకు తెలియజేయడంతో ఆగ్రహించిన దుండగులు ఈ దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. మార్చి 11న అర్ధరాత్రి సమయంలో కొంతమంది వ్యక్తులతో కలిసి వచ్చిన దుండగులు ఇంటి గేటును ధ్వంసం చేసి, తనను చంపుతామని బెదిరించారని గణపతి చించోలే తెలిపారు. వెంటనే 100 నంబర్‌కు డయల్ చేయడంతో పహాడీ షరీఫ్ పోలీసు సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని తన ప్రాణాలు కాపాడినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పహాడీ షరీఫ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# కార్మికుల సమస్యలపై పోరాటం చేయాలి

## కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి

కేంద్రం కొత్త చట్టాలతో కర్షకలోకానికి నష్టం

శ్రామికులకు కాంగ్రెస్ ప్రభుత్వంతోనే న్యాయం కెఎల్ఆర్

**మహేశ్వరం మార్చి 11 వార్త వేదిక సూర్య**

పారిశ్రామిక అభివృద్ధితోపాటు... కర్షకుల బాగోగులు చూసినప్పుడే రాష్ట్రం, దేశాభివృద్ధి జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, అన్నారు. ఇవాళ.కందుకూరుకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాదె కుమార్ కు మండల ఐ ఎన్ టి యూసి కార్మిక శాఖ విభాగం అధ్యక్షుల నడి కూడా శివ నియామక పత్రాన్ని అందజేశారు. మహేశ్వరం నియోజకవర్గం ఐ ఎన్ టి యు సి అధ్యక్షులు నడికుడి శివ ఆధ్వర్యంలో తుక్కుగూడ కార్యాలయంలో జరిగిన సమావేశంలో కేఎల్ఆర్ , మాట్లాడారు.కేంద్రం రూపొందించిన కొత్త చట్టాలతో కార్మికుల భద్రత, ప్రాణ, ఆరోగ్యానికి రక్షణ లేకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.కార్మికుల చట్టాలు, రక్షణపై అవగాహన పెంచుకోవాలని నూతనంగా ఎన్నికైన ఐ ఎన్ టి యు సి నాయకులకు లక్ష్మారెడ్డి, సూచించారు.ఈ కార్యక్రమంలో మహేశ్వరం, కందుకూరు మండలాల నాయకులు పాల్గొన్నారు.



## సూర్య-లక్ష్మి పొదుపు సంఘం ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

**మహిళలను శాలువాలతో సత్కరించిన నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :



అంతర్జాతీయ మహిళా దినోత్స వాన్ని పురస్కరించుకుని సూర్య, లక్ష్మి పొదుపు సంఘం సభ్యుల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి ముఖ్య అతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా గ్రూప్ సభ్యులైన మహిళలను శాలువా లతో సత్కరించి గౌరవించారు. ఈ సందర్భంగా ఉషారాణి మాట్లాడు తూ మహిళలు ఆర్థికంగా స్వయం సమృద్ధిగా ఉ ండేందుకు పొదుపు సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. మహిళలు ఐక్యంగా ముందుకు సాగితే కుటుంబం, సమాజం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. మహిళా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ ఆర్పీ సోనీ ఆధ్వర్యంలో ప్రతి నెల 11వ తేదీన డ్వాక్రా గ్రూప్ సమావేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా పొదుపు సంఘంలో సభ్యులుగా కొనసాగుతూ మహిళల అభివృద్ధికి కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.

## శ్రీ వెంకటేశ్వర స్వామి గురునానక్ దేవాలయ ధ్వజ స్తంభం ప్రతిష్టాపన ఆహ్వానం శుభ పత్రిక అందజేత

**బిఆర్ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్**



దేవరకొండ మార్చి 11 (వార్త వేదిక సూర్య):

కొండమల్లె పల్లి మండలం రామావత్ తండ గ్రామ పంచాయతీ జటావత్ తండ లో నిర్వహించబోయే శ్రీ శ్రీ వెంకటేశ్వర స్వామి. గురునానక్ దేవాలయ ధ్వజ స్తంభం ప్రతి ష్టాపన కార్యక్రమంనికి రావాలని బి .ఆర్.ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారిరాములు గన్ను. ధాకు. బాల. హోబ బోడా.గోపి.తదితరులు పాల్గొన్నారు.







# దేవరకొండ ఖిల్లా నుండే కాంగ్రెస్ పార్టీ పతనం ఖాయం మొదలైంది

**మాజీ మంత్రివర్యులు సూర్యాపేట శాసనసభ్యులు గుంతకండ జగదీశ్వర్ రెడ్డి**

దేవరకొండ మార్చి 11 (వార్త వేదిక సూర్య):

కాంగ్రెస్ పార్టీ నుంచి సీనియర్ నాయకులు ముత్యాల సర్వయ్య తోపాటు వందలాది మంది నాయకులు బిఆర్ఎస్ పార్టీ లో మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ గార్ల సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేస్తూ పరిపాలన చేస్తోంది. రైతులకు రైతుబంధు వెయ్యకుండా రైతులను మోసం చేస్తున్న ప్రభుత్వం. పదేళ్లలో రైతులకు ఏ ఇబ్బంది కాకుండా కరోనా సమయంలో కూడా కేసీఆర్ రైతులను ఆదుకున్నారు. రైతుబంధు డబ్బులను ఎగ్గొడుతూ దేవుళ్ళ మీద ఒట్లు పెట్టి పబ్బం గడుపుతున్నడు రేవంత్ రెడ్డి. ప్రజలు మళ్లీ కేసీఆర్ రావాలని కోరుకుంటున్నారు. కేసీఆర్ ఉన్నన్ని రోజులు రైతులకు స్వర్ణయుగం, అన్నదాతలు చాలా సంతోషంగా జీవించారు ఇప్పుడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో అరిగోసా పడుతున్నారు. యూరియా, కరంట్, నీళ్లు ఇవ్వలేని దద్దమ్మ ప్రభుత్వం ఇది. కేసీఆర్ అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అయితే.. రేవంత్ రెడ్డి విధ్వంసానికి కేరాఫ్ అడ్రస్. తొమ్మిదేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించి, అభివృద్ధి అంటే ఏంటో దేశానికే చూపించిన దార్శనికుడు కేసీఆర్ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా.. రాష్ట్రంలో విధ్వంసం తప్ప అభివృద్ధి శూన్యం. సంక్షేమ పథకాలన్నింటికీ కోత పడింది. నల్లగొండ జిల్లాలో మంత్రుల అవినీతి విశ్వరూపం బట్టబయలైంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సగం కాలం పూర్తయింది. ఆనాడు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, రేవంత్ రెడ్డి అందరూ బాండ్ పేపర్ల మీద రాసిచ్చి 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీలు ఇచ్చారు. కానీ, 100 రోజులు కాదు కదా.. 800 రోజులు పూర్తయినా ఇప్పటికీ ఆరు గ్యారెంటీలు అమలవుతున్న దాఖలాలు లేవు. ఎస్సీ డిక్లరేషన్ పేరిట దళితులకు 18% రిజర్వేషన్లు, ఎస్సీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని మోసం చేశారు. –చదువుకునే పిల్లలకు టెన్త్ పాస్ అయితే రూ. 10,000, ఇంటర్ పాస్ అయితే రూ. 25,000, డిగ్రీకి రూ. 50,000, పీజీ చదివితే లక్ష రూపాయలు ఇస్తామని చెప్పి.. ఈరోజు వరకు ఒక్క విద్యార్థికి కూడా ఒక్క రూపాయి ఇచ్చిన పాపాన పోలేదు. కనీసం కేసీఆర్ గారు ఇచ్చిన ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు కూడా రావడం లేదు. కామారెడ్డి బీసీ డిక్లరేషన్ సభకు సిద్దరామయ్య గారిని తీసుకొచ్చి, బీసీ సబ్ ప్లాన్ అమలు చేస్తామని చెప్పారు. బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తామని, ఏటా రూ. 20,000 కోట్ల బడ్జెట్ కేటాయిస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చాక బీసీలకు కాంగ్రెస్ పార్టీ మొండిచేయి చూపింది.వరంగల్ సభలో రైతు డిక్లరేషన్ అని చెప్పి రాహుల్ గాంధీ మాయమాటలు చెప్పారు. ఏటా రూ. 15,000 రైతుబంధు, పంటల బీమా, అన్ని పంటలకు బోనస్ ఇస్తామని చెప్పి రైతులను నిలువునా దగా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, యువత.. ఇలా అన్ని వర్గాలను మోసం చేసింది. గతంలో అవ్వాతాతలకు కేవలం రూ. 200 ఉన్న పెన్షన్‌ను కేసీఆర్ గారు రూ. 2,000 చేశారు. కానీ కాంగ్రెస్ నేతలు తాము డిసెంబర్‌లో గెలిచిన మరుసటి నెల నుంచే రూ. 4,000 ఇస్తామని హామీ ఇచ్చారు. 28 నెలలు గడుస్తున్నా ఆ 4000 పెన్షన్ రాలేదు. మహిళలందరికీ నెలకు రూ. 2,500 చొప్పున వారి బ్యాంకు ఖాతాల్లో వేస్తామని చెప్పి ఓట్లు వేయించుకున్నారు. ఇప్పటిదాకా ఒక్క మహిళకు కూడా ఆ డబ్బులు ఇవ్వలేదు. తక్షణమే ఈ బడ్జెట్‌లో మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చేలా నిధులు కేటాయించాలి. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద ఇప్పటికీ కూలీలకు డబ్బులు అందలేదు, పంటల బీమా రాలేదు. యువత కోసం ప్రవేశపెడతామన్న రాజీవ్ యువ వికాసం అమలు కాలేదు. ఏ ఒక్క యువతీయువకుడికి ఒక్క రూపాయి కూడా సహాయం చేయలేదు. బడ్జెట్‌లో చెప్పిన మాటలకు కూడా విలువ లేకుండా చేశారు. కనీసం ఈ బడ్జెట్‌నైనా వాస్తవాల ఆధారంగా, వాస్తవికతకు దగ్గరగా రూపొందించాలి. రూ. 4000 పెన్షన్, మహిళలకు నెలకు రూ. 2500 ఇచ్చే హామీలను అమలు చేసేలా ఈ బడ్జెట్‌లో నిధులు ఇవ్వాలి అని జగదీశ్వర్ రెడ్డి అన్నారు.







## రంజాన్ వేళ కలుషిత నీటి సరఫరా

**హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్బి అధికారులపై నిరుడు శేఖర్ ముదిరాజ్ ఆగ్రహం**

**హిమాయత్ సాగర్ శుద్ధి యంత్రాల మరమ్మతులో జలమండలి నిర్లక్ష్యం**

**దర్గా కలీజ్ ఖాన్ ప్రాంతంలో నెల రోజులుగా ప్రజల అవస్థలు**

**వెంటనే చర్యలు తీసుకోకపోతే జలమండలి కార్యాలయం ముట్టడి - బీజేపీ నాయకుడి హెచ్చరిక**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :



రాజేంద్రనగర్ నియోజకవర్గం, కిస్మత్‌పూర్ 122 డివిజన్ పరిధి లోని దర్గా కలీజ్ ఖాన్ ప్రాంతంలో గత నెల రోజులుగా కలుషిత త్రాగునీరు సరఫరా అవుతుండటంపై రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు, కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్ నిరుడు శేఖర్ ముదిరాజ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధ వారం ఆయన స్థానిక నివాసితులతో కలిసి నీటి సరఫరా తీరును పరిశీలిం చి, అధికారుల తీరును నిరసించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడు తూ, హిమాయత్ సాగర్ వద్ద ఉన్న నీటి శుద్ధి యంత్రాలు (ఫిల్ట్రేషన్ ప్లాంట్స్) సరిగా పని చేయకపోవడం వల్ల మురుగు నీరు కలి సిన త్రాగునీరు సరఫ రా అవుతోందని ఆరోపించారు. పవి త్ర రంజాన్ మాసం నడుస్తున్న తరుణంలో, ఈ ప్రాంతంలో అత్యధి కంగా ఉన్న ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు (రోజా) చేపడుతు న్నారని. ఇఫ్తార్ మరి యు సహరీ సమయంలో కనీసం తాగడానికి స్వచ్ఛమైన నీరు లేక వారు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజలు ఇప్పటికే పలుమార్లు జలమండలి అధికారులకు ఫిర్యాదు చేసినా, నేటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం అధి కారుల బాధ్యతారాహి త్యానికి నిదర్శనం అని ఆయన మండి పడ్డారు. కలుషిత నీటి వల్ల ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని, తక్షణమే యుద్ధ ప్రాతిపదికన యంత్రాలను మరమ్మతు చేయించి స్వచ్ఛమైన నీటిని అందించాలని డిమాండ్ చేశారు. అధికారులు స్పం దించని యెడల, స్థానిక ప్రజలతో కలిసి పెద్ద ఎత్తు న ఆందోళన కార్యక్రమాలు చేపట్టి జలమండలి కార్యాల యాన్ని ముట్టడిస్తామని శేఖర్ ముదిరాజ్ హెచ్చరించారు.







## శాస్త్రిపురంలో 'హైడ్రా' బోర్డుకే ఎసరు!

**రూ. 6 కోట్ల పార్కు స్థలం కబ్జా.. రాత్రికి రాత్రే రేకుల ప్రహరీ**




మైలర్ దేవ్ పల్లి, మర్చి, 11 ( వార్త వేదిక సూర్య ) :

అధికారుల పర్యవేక్షణ లోపించిందో లేక కబ్జాదారుల తెగింపు పెరిగిందో కానీ, అత్తాపూర్‌లో ప్రభుత్వ భూములకు రక్షణ లేకుండా పోతోంది. శాస్త్రిపురం హౌసింగ్ సొసైటీ కాలనీలో సుమారు రూ. 6 కోట్ల విలువైన పార్కు స్థలాన్ని భూ కబ్జాదారులు ఆక్రమించుకున్నారు. గతంలో హైడ్రా అధికారులు కూల్చివేసిన చోటే మళ్ళీ అక్రమ నిర్మాణాలు వెలియడం స్థానికంగా కలకలం రేపుతోంది. గతంలో ఈ పార్కు స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించగా, ఫిర్యాదుల మేరకు హైడ్రా అధికారులు రంగంలోకి దిగారు. అప్పట్లో అక్రమంగా నిర్మించిన ప్రహరీని కూల్చివేసి, ఆ స్థలం ప్రభుత్వానిదని స్పష్టం చేస్తూ అక్కడ ఒక హైడ్రా బోర్డును ఏర్పాటు చేశారు. చుట్టూ రక్షణ గోడను కూడా నిర్మించారు. అయితే, ప్రస్తుతం భూకాసురులు బరితెగించి ఆ ప్రభుత్వ బోర్డును పూర్తిగా తొలగించారు. ఆ స్థలంలో రాత్రికి రాత్రే రేకులతో ప్రహరీ ఏర్పాటు చేసి కబ్జా చేశారని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కోట్ల విలువైన ప్రభుత్వ ఆస్తి అన్యాక్రాంతమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిహెచ్ఎంసి హైడ్రా అధికారులు వెంటనే స్పందించి, ఆక్రమణలను తొలగించి పార్కు స్థలాన్ని కాపాడాలని, కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## నేడు మండల కేంద్రంలో వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పార్టీ ఆవిర్భావ వేడుకలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన మండల అధ్యక్షుడు అట్ల గోపాల్ రెడ్డి**

తుగ్గలి, మార్చి 11 (వార్తా వేదిక సూర్య)

మండల కేంద్రమైన తుగ్గలి నందు వైయస్సార్సీపి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గురువారం రోజున నిర్వహిస్తున్నట్లు వైసిపి మండల అధ్యక్షుడు అట్ల గోపాల్ రెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి తనయుడు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి వైయస్సార్సీపి పార్టీని స్థాపించి 15 సంవత్సరాలు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా గురువారం ఉదయం 9.30 గంటలకు తుగ్గలిలో మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ తమ్మారెడ్డి నివాస గృహంలో పార్టీ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కావున పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు మండలంలోని గల వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు,సర్పంచులు,ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.







# రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

**842 మందికి రూ.8.42 కోట్ల చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**అర్హులందరూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

మైలర్ దేవ్ పల్లి, మర్చి 11 ( వార్త వేదిక సూర్య ) :

రాజేంద్రనగర్ తహసీల్దార్ కార్యాలయంలో నేడు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ గారు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాల చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మొత్తం 842 మంది లబ్ధిదారులకు రూ.8 కోట్ల 42 లక్షల 97 వేల 672 రూపాయల విలువైన చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ, పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భారం తగ్గించేం దుకు తెలంగాణ ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ పథకాలను ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మండల తహసీల్దార్ బొమ్మ రాములు కార్యాలయ సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.





# ప్రజల బాగస్వామ్యంతో పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చి దిద్దుతాం

▸▸ మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న



**మోత్కూరు, మార్చి 11 (వార్తా వేదిక సూర్య);** ప్రజల భాగస్వామ్యంతో మోత్కూరు పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతామని మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న , వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక భాగంగా బుధ వారం స్థానిక 5వార్డులోని బుజిలా పురం గ్రామంలో. ప్రజా సమస్యల పరిష్కారనికై ర్యాలీ నిర్వహించి, అనంతరం ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించి, నిర్దేశిత సమయంలో పనులను పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా 5వ వార్డు కార్యాలయాన్ని ఆ వార్డు కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కే.సతీష్ కుమార్ మేనేజర్ ప్రభాకర్ వార్డు కౌన్సిలర్ మొగుళ్ళ అనురాధ మెష్మ ,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలి



**మోత్కూరు, మార్చి 11( వార్త వేదిక సూర్య ):** మహిళలు స్వయం ఉపాధి మార్గాన్ని ఎంచుకోవాలని మదర్ ఎడ్యుకేషన్, రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు సంధ్యా రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక గీతా పనివారల సంఘం కార్యాలయంలో మహిళలకు ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పురుగులు ధీటుగా మహిళలు గృహిణిగా ఉండకుండా ఏదో ఒక పని చేస్తూనే ఉండాలన్నారు. కుట్టు మిషన్ నేర్చుకోవడానికి వచ్చిన మహిళలు కూడా అన్నిరంగాలలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న, సోమనర్సయ్య, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న , కౌన్సిలర్లు కురిమిళ్ల ప్రమీల,గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య ,కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ మహిళ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం సిఐ రాఘవేందర్ రెడ్డిని సన్మానించిన సర్పంచ్ నవీన్



**మహేశ్వరం మార్చి 11 (వార్త వేదిక సూర్య):** మహేశ్వరం మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ కు నూతనంగా సిఐ గా బాధ్యతలు చేపట్టిన ఎస్ రాఘవేందర్ రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్, గ్రామ పంచాయతీ పాలక వర్గంతో కలిసి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్ జొరల రమేష్,మాజీ పి.ఎ.సి.ఎస్ డైరెక్టర్ కాడమోని ప్రభాకర్, వార్డు సభ్యులు కాకి పరమేష్, దిద్దెల శ్రీశైలం, రెవెళ్ల చంద్రమౌళి, నాయకులు అవులకాడి శ్రీశైలం, గుర్రం భిక్షపతి, పంతు నాయక్.తదితరులు పాల్గొన్నారు.

## ఐఎన్టియుసి కార్మిక శాఖ మండల అధ్యక్షుడిగా గాదె కుమార్ ఏకగ్రీవం



**మహేశ్వరం మార్చి 11 (వార్త వేదిక సూర్య ):** మహేశ్వరం నియోజకవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే కిచెన లక్ష్మారెడ్డి, నియోజకవర్గం ఐఎన్టియుసి అధ్యక్షులు నడికుడ శివ చేతుల మీదగా కందుకూరు మండలం ఐ ఎన్ టి యు సి కార్మిక శాఖ విభాగం అధ్యక్షులుగా గాదె కుమార్, ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. తర్వాత ఆయనకు నియమక నియామక పత్రం అందజేసి మండలంలో ఉన్న ప్రతి కార్మిక సమస్యల పైన పనిచేయాలని చెప్పారు. మరియు కార్మికులకు ఇన్సూరెన్సుల కార్డులను పించవలసిందిగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఏనుగు జంగారెడ్డి మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ సభావత్ కృష్ణ నాయక్ రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు సరికొండ మల్లేష్ కందుకూరు గ్రామ సర్పంచ్ సరికొండ పాండు మాజీ వైస్ ఎంపీపీ గంగుల సమంతా ప్రభాకర్ రెడ్డి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు రాణా ప్రతాపరెడ్డి అఫ్జల్ బేగు సయ్యద్ అజీజ్ ఎగిడి కృష్ణ వరికుప్పల బాబు ఇంద్ర కంటికి రాకేష్ గౌడ్ చౌలపల్లి కృష్ణ యాదగిరి మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు,

## హేమంత్ కుమార్‌ను కలిసిన 108 ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు



**మోత్కూరు, మార్చి 11 (వార్తా వేదిక సూర్య ):** మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ హేమంత్ కుమార్ జన్మదినం సందర్భంగా బుధవారం 108 ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తొంట భాస్కర్, మండల అధ్యక్షులు లాదినేని సోమేశ్వర్ లు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

## సిఐ మల్లికార్జున్ రెడ్డిని కలిసిన కౌన్సిలర్లు నాయకులు



**మొయినాబాద్ మున్సిపాలిటీ మార్చి 11 (వార్తా వేదిక సూర్య ):** మొయినాబాద్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన మల్లి కార్జున్ రెడ్డిని మున్సిపల్ కౌన్సిలర్లు అమరేందర్ రెడ్డి, చాకలి యాదగిరి నాయకులు నరేందర్ రెడ్డి, నరసింహారెడ్డి మహేందర్ రెడ్డి నరేందర్ గౌడ్ మాణిక్ రెడ్డి ,సంజీవ్ రెడ్డి, మైపాల్ రెడ్డి తదితరులు మర్యాదపూర్వకంగా మొయినాబాద్ పోలీస్టేషన్లో కలిసి ఆయనను సన్మానించారు ఈ సందర్భంగా సిఐ మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతలో అందరూ సహకరించాలని తెలిపారు మొయినాబాద్ కు నూతనంగా సిఐగా రావడం జరిగిందని అన్నారు ప్రజలందరూ ఐకమత్యంగా ఉండే విధంగా చూడాలని పేర్కొన్నారు. ఇంటెలిజెన్స్ కార్యాలయం నుండి మోహినబాద్ పోలీస్ స్టేషన్ కు బదిలీపై సిఐగా రావడం జరిగిందని తెలిపారు ఈ సన్మాన కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

# వైద్య కళాశాల భవన నిర్మాణానికి స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**(యాదాద్రి భువనగిరి బ్యూరో), మార్చి 11 వార్తా వేదిక సూర్య :** యాదగిరిగుట్టలో నూతనంగా నిర్మించనున్న ప్రభుత్వ వైద్య కళాశాల స్థలాన్ని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణానికి కేటాయించిన స్థలాన్ని సందర్శించి, అక్కడ చేపట్టాల్సిన పనుల పురోగతిపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు . వైద్య కళాశాల నిర్మాణ పనులు ఎప్పటి నుండి ప్రారంభించారని , ప్రస్తుతం చేపడుతున్న ఏర్పాట్ల పనులను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. అనంతరం వైద్య కళాశాల భవనానికి సంబంధించిన నమూనా మ్యాప్‌ను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థులకు, వైద్య సిబ్బందికి అవసరమైన అన్ని సౌకర్యాలు ఉండేలా చూడాలన్నారు. వైద్య కళాశాల నిర్మాణ పనులను ఆలస్యం చేయకుండా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వైద్య కళాశాల పూర్తయితే జిల్లాలో వైద్య విద్యకు మరింత ప్రోత్సాహం లభించడమే కాకుండా, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి వస్తాయని కలెక్టర్ తెలిపారు. పనులు ఎప్పుడూ ప్రారంభించారు. వైద్య కళాశాల బిల్డింగ్ నమూనా మ్యాప్ ను పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ అధికారులు, ఇంజినీరింగ్ విభాగం డి. ఈ. మరియు తహశీల్దార్ పాల్గొన్నారు.





# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం

▸▸ సర్పంచ్ కృష్ణవేణి శ్రీను

▸▸ ఈదమ్మ పండుగ భక్తులకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటా గ్రామ సర్పంచ్



**మహేశ్వరం మార్చి 11 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండలం సిరిగిరిపురం గ్రామ పంచాయతీ పరిధిలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా ఈదమ్మ పండగ సందర్భంగా రోడ్డుకు ఇరువైపుల మొరం పోసి రాకపోకలకు భక్తులకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టడం జరిగింది ఈకార్యక్రమంలో సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కృష్ణవేణి శ్రీను ఉపసర్పంచ్ నాగరాణి మహేష్ , గ్రామ కార్యదర్శి శివ వార్డు సభ్యులు సత్యనారాయణ చారి , బండ స్వప్న నరసింహ , ఆవ జగమ్మ బీరప్ప , గండికోట బాబు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు,

## ఆర్థిక సాయం అందజేసిన ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి



**వలిగొండ: మార్చి 11 (వార్త వేదిక సూర్య) :** వలిగొండ పట్టణ కేంద్రంలో అయ్యప్ప కాలనీలో నివసిస్తున్న పోతగాని కీర్తిశేషులు సత్తయ్య కుమార్తె భాగ్య అనా రోగ్యంతో బుధ వారం మరణించగా నిరుపేద కుటుంబానికి చెం దినవారు అని కాలనీ వాసులు ఏజేఆర్ ఫౌండే షన్ అధినేత ఎలి మినేటి జంగారెడ్డి కి సమా చారం అందించగా వెంటనే ఫౌండేషన్ సభ్యులతో 5000 రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవా సులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలను అరికట్టా

\- సిపిఎం డిమాండ్



**వలిగొండ :మార్చి 11 (వార్తావేదిక సూర్య) :** విద్యుత్ కోతలను అరికట్టాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు. బుధవారం రోజున సుంకిశాల గ్రామంలో విద్యుత్ కోతలను నిరసిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి మాట్లాడుతూ ఇటీవల కాలంలో విద్యుత్ కోతలు పెరిగాయని ప్రస్తుతం వేసవికాలంలో ఇవి మరింత పెరగడంతో దీనివల్ల రైతులు విద్యుత్ ఎప్పుడు వస్తుందోనని ఎదురు చూడాల్సి వస్తుందని తమ మోటర్లు కాలిపోతున్నాయని దీనివల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని మరోవైపు జనావాసాల్లో ఉండే ప్రజలు విద్యుత్ కోతల వల్ల తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం అధికారులు విద్యుత్ కోతలను నివారించి సక్రమమైన విద్యుత్తును అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, మండల కమిటీ సభ్యులు కొండే కిష్టయ్య, చెరుకు జంగయ్య, మంగ పాండు,పోలేపల్లి ఉప్పలయ్య, ఈతాప నగేష్,కాటేపల్లి వెంకటేశం, పోలేపల్లి పెద్ద స్వామి, బోదాసు సోములు,రాజు తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుల్ గ్రామంలో విద్యుత్ సమస్యలు లేకుండా చేస్తా : సర్పంచ్ లక్ష్మమ్మ



**మహేశ్వరం మార్చి 11 (వార్త వేదిక సూర్య) :** మహేశ్వరం మండలం కల్వకోల్ గ్రామంలో విద్యుత్ సమస్యలపై గ్రామ సర్పంచ్ బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ మహేశ్వరం ఏ ఈ చక్రపాణి సార్ తో ఫోన్లో మాట్లాడిన వెంటనే స్పందించి గ్రామానికి రావడం జరిగింది 12345 ఐదు వార్డులలో గ్రామ సర్పంచి బక్కని లక్ష్మమ్మ రవి ఉప సర్పంచ్ జనార్ధన్ గౌడ్ విలేజ్ సెక్రెటరీ శ్రీనివాస్ వాడు మెంబర్లతో కలిసి అన్ని వార్డుల సమస్యలను పరిశీలించడం జరిగింది దీనికి సంబంధించిన వైర్లు స్తంభాలు ఒక తాష్పారం చేపిస్తాను అని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గ్రామ సర్పంచి బక్కని లక్ష్మమ్మ రవి మాదిగ ఉపసర్పంచి పులిమామిడి జనార్ధన్ గౌడ్ విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్ వార్డ్ మెంబర్స్ బొజ్జం శ్రీనివాస్ యాదవ్ మహేందర్ యాదవ్ కొండని శేఖర్, వారితో పాటు పంచాయతీ సిబ్బంది గ్రామ పెద్దలు బక్కని అశోక్ ఆకుల కిష్టయ్య కొండని శ్రీకాంత్ ఎర్ర ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు,

# అప్పుల భాధతో ఆత్మహత్య చేసుకున్న బాలరాజు కుటుంబాన్ని ఆదుకోవాలి

▸▸ చేనేత కార్మికుల ఆత్మహత్యలకు ప్రభుత్వాలే బాధ్యత వాహించా లి

▸▸ జిల్లా కార్యదర్శి గుండు వెం కటనర్సు

**రామన్నపేట, మార్చి 11,(వార్త వేదిక సూర్య) :** రామన్నపేట మండలం ఎల్లంకి గ్రామానికి చెందిన చేనేత కార్మికుడు మిర్యాల బాలరాజు కుటుంబాన్ని ప్రభుత్వం అన్నివిధాల ఆదుకోవాలని చేనేత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గుండు వెం కట నర్సు డిమాండ్ చేశారు. బుధవారం రోజున రామన్నపేట మండల కేంద్రంలో ఆయన పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ....నూలు రంగుల ధరలుపెరిగి నేసిన బట్టలు అమ్మకాలులేక పొద్దంత పనిచేసిన పూటగడవక అప్పులపాలై చేనేత కా ర్మికులు చేసుకుంటున్న ఆత్మహత్యలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని అన్నారు. నూలు రంగులపైనే కాదు నేసిన బట్టలపై కూడ స్ట్రర్ పేరుతో పన్నులు వేసి చేనేత పరిశ్రను మోడీ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని అన్నారు. చేనేత కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనలకే పరిమితం అయ్యాయని, చేనేత రుణమాఫి, నేతన్న భరోసా, సంవత్సరంన్నర గడచిన అమలుకు నోచుకోలేదని, చనిపోయిన చేనేత కుటు ంబాలకు ఏండ్లు గడచిన ఎక్స్ గ్రేషియా బాధిత కు టుంబాలకు అందడంలేదని విమ ర్శించ్చారు. మి ర్యాల బాలరాజు కుటుంబాన్ని ఆదు కోవడంతో పా టు, చేనేత కార్మికుల ఆత్మహత్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టాలని డి మాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు ముషం సత్యనారాయణ, ముషం శ్రీనివాసు, ఎలగందుల అంబాదాసు, కూరపాటి బిక్షపతి,ముషం చంద్రమౌళి, పాల్గొన్నారు.




# కక్కిరేణి పాఠశాలలో ఘనంగా వీడ్కోలు సమావేశం

**రామన్నపేట ,మార్చి 11,(వార్త వేదిక సూర్య):** రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి విద్యార్థులు పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చిల్లా మధురవేణి సురేష్ గారు పాల్గొని వారు మాట్లాడుతూ విద్యార్థులు పదో తరగతిలో 100% ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు , ఊరుకు మంచి పేరు తీసుకురావాలని వారి ప్రోత్సాహకరంగా 5000/- రూపాయలు అందజేస్తామని తెలిపారు.. పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనుమంతరావు గారు పాల్గొని మాట్లాడుతూ విద్య పట్ల క్రమశిక్షణతో శ్రద్ధ వహించి మంచి పౌరులుగా విలువలు కాపాడుతూ వివిధ రంగాలలో ఉద్యోగాలు సాధించుటలో కృషి చేయాలని కోరారు..పదో తరగతి విద్యార్థులు మంచిగా పరీక్షలు రాయాలని ఆకాంక్షిస్తూ పాఠశాల ఉపాధ్యాయులు రాజన్ బాబు గారు పరీక్షకు కావలసిన సామాగ్రిలను అందజేశారు ..మంచి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు మొదటి బహుమతి 10000/- రెండో బహుమతి 5000/- రూపాయలు ఇవ్వడం జరుగుతుందని పాఠశాల ఉపాధ్యాయులు శేఖర్ రెడ్డి గారు ప్రకటించారు. అలాగే 10వ తరగతి విద్యార్థులు పాఠశాలకు రెండు సీలింగ్ ఫ్యాన్లు మరియు అంకిరెడ్డి పరుశురాం మిరియాల రామకృష్ణ గార్లు కలిసి రెండు సీలింగ్ ఫ్యాన్ లను అందజేశారు. గత జ్ఞాపకాలను నెమరు వేస్తూ విద్యార్థుల ఆట,పాట కార్యక్రమాలతో సభికులను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ నడిగోటి పాండు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. ఉపేందర్ జీ, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఉమా శంకర్ ,ఏ ఏ పీసీ చైర్మన్ చిల్లా ప్రభావతి గ్రామ పెద్దలు పిట్ట రాంరెడ్డి , మదూరి సోమేశ్వరరావు , ఉపాధ్యాయులు భద్రయ్య , శ్రీనివాసరావు , జ్యోతి , విద్యా రాణి , సామాజిక కార్యకర్త వేముల సైదులు , నడిగోటి గణేష్ , సింగారం శ్రీను తదితరులు పాల్గొన్నారు.





